


www.tharanam.net

# తరణం
THARANAM
POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శుక్రవారం మార్చి 22 ,2024**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర
ఋతువుఫాల్గుణ మాసం - శుక్ల పక్షం
తిథి:త్రయోదశి పూర్తివారం:శుక్రవారం(భృగువాసరే)
నక్షత్రం:మఖ తె4.50 వరకుయోగం:ధృతి రా7.18 వరకు
కరణం:కౌలువ సా6.31 వరకువర్జ్యం:మ3.40 - 5.25
దుర్ముహూర్తము:ఉ8.30 - 9.18 మరల మ12.30 -
1.18అమృతకాలం:రా2.12 - 3.57
రాహుకాలం:ఉ10.30 - 12.00
యమగండ/కేతుకాలం:3.00 - 4.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 173 వైఎస్ఆర్/కడప శుక్రవారం 22 మార్చి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00
Vol : 08 Issue : 173 YSR/KADAPA Friday 22 March 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# అరుణాచల్ భారత్‌దే.. చైనాకు తేల్చిచెప్పిన అగ్రరాజ్యం

వాషింగ్టన్: మార్చి 21 (తరణం బ్యూరో)భారత భూభాగమైన అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా అసంబద్ధ వైఖరిని అగ్రరాజ్యం అమెరికా తీవ్రంగా తప్పుబట్టింది. ఆ భూభాగం ఎప్పటికీ..భారత్‌దేనని తేల్చి చెప్పింది. దాన్ని మార్చడానికి చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ బుధవారం వెల్లడించారు. వాస్తవాధీన రేఖ వెంట చేసే ఆక్రమణ యత్నాలను తిప్పికొడుతున్నట్లు స్పష్టం చేశారు.అరుణాచల్‌ప్రదేశ్‌పై (%ూతీబఱఖఎష్ఠుశ్రీ ూతీఖఎవంష్ఠ%) గతకొన్నేళ్లుగా చైనా (%జష్ట్రఱఅఖ%) మొండి వాదనలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆ ప్రాంతం తమ భూభాగంలోనిదేనని ఇటీవల ఆ దేశ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కర్నల్ ఝూంగ్ షియాంగాంగ్ అసంబద్ధ వాదనలకు దిగారు. దీన్ని భారత్ దీటుగా తిప్పికొట్టింది. అరుణాచల్ తమ దేశంలో విడదీయరాని భాగమని, నిరాధార వాదనలను వల్లె వేయడం ద్వారా వాస్తవాలు మారిపోవని డ్రాగన్‌కు మరోసారి స్పష్టం చేసింది. అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో అక్కడి పౌరులు ప్రయోజనం పొందుతూనే ఉంటారని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.అరుణాచల్‌లో ఇటీవల ప్రధాని మోదీ పర్యటన చేపట్టిన విషయం తెలిసిందే. చైనా- భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బలగాలను,



సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ఆయన ప్రారంభించారు. అయితే, ఈ రాష్ట్రాన్ని చైనా 'జాంగ్‌నన్ (దక్షిణ టిబెట్)'గా పేర్కొంటోంది. ఈ క్రమంలోనే మోదీ పర్యటనపై అక్కసు వెళ్లగక్కింది. అది తమ భూభాగమంటూ మళ్లీ పాత పాటే పాడడం మొదలుపెట్టింది.

# యూపీలో క్లీన్ స్వీప్ చేస్తాం:

**అమిత్ షా**



ఢిల్లీ: మార్చి 21 (తరణం బ్యూరో)లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ బీజేపీ 2014 కంటే ఎక్కువ స్థానాలు గెలుస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన న్యూస్ 18 సదస్సులో మాట్లాడారు.వారసత్వ రాజకీయాలు చేసే పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. యూపీలో 80 సీట్లకు గాను 2014లో బీజేపీ 71 గెలుచుకుంది. ఎన్డీఏ భాగస్వామి అప్నాదళ్ రెండు స్థానాలు దక్కించుకుంది.ఒడిశాలో పొత్తులపై అధికార బిజూ జనతా దళ్ (బీజేడీ)తో చర్చలు జరుగుతున్నాయని, తుది నిర్ణయాన్ని పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా తీసుకుంటారని షా తెలిపారు. ఒంటరిగా పోరాడాలనుకుంటే ఆ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకే ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు. పంజాబ్‌లో అకాలీ దళ్‌తో పొత్తు విషయంపై రెండు మూడు రోజుల్లో స్పష్టత వస్తుందన్నారు. బెంగాల్‌లో తమ పార్టీ 25 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని, పంజాబ్‌తోపాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ అధిక సీట్లు సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు సుప్రీంకోర్టు సెప్టెంబర్ వరకు గడువిచ్చిందని, అంతకుముందే వాటిని నిర్వహిస్తామని అమిత్ షా చెప్పారు.

# ఈడీ విచారణకు సిద్ధం.. అరెస్ట్ అనుమానాలతో కేజ్రీవాల్ మరో పిటిషన్

ఢిల్లీ: మార్చి 21 (తరణం బ్యూరో)ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాను లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ విచారణకు సిద్ధమని ప్రకటించారు. కోర్టు గనుక తనకు ఈడీ అరెస్ట్ చేయదని అభయం ఇస్తే విచారణకు హాజరవుతానని తెలిపారు.నేడు ఈడీ విచారణకు హాజరు కావాల్సిన నేపథ్యంలో.. తాజాగా గురువారం ఢిల్లీ హైకోర్టులో మరో పిటిషన్ వేశారాయన.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో విచారణ నిమిత్తం ఇవాళ హాజరు కావాలంటూ ఈడీ ఆయనకు సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో ఇప్పటికే తొమ్మిదిసార్లు సమన్లు జారీ అయ్యాయి. సమన్ల ఉల్లంఘన కింద ఈడీ సైతం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేయగా.. ఆయన బెయిల్ దక్కించుకున్నారు. అయితే లిక్కర్ కేసులో ఇవాళ తనను ఈడీ కచ్చితంగా అరెస్ట్ చేస్తుందన్న అనుమానాల నేపథ్యంలో ఆయన ఈ ఉదయం ఢిల్లీ హైకోర్టులో హడావిడిగా మరో పిటిషన్ వేశారు. ఈడీ విచారణకు తాను సిద్ధమని, అరెస్ట్ కాకుండా తనకు రక్షణ కల్పించాలని, ఈడీ తనపై కఠిన చర్యలు తీసుకోకుండా ఆదేశాలివ్వాలంటూ పిటిషన్‌లో ఆయన అభ్యర్థించారు. జస్టిస్ సురేష్ కుమార్ కైత్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఈ పిటిషన్‌ను విచారణ చేపట్టింది. " నేనేం నేరస్తుడిని కాదు. పారిపోవాల్సిన అవసరం నాకేంటి?. సమాజంలో నా కంటే గట్టి మూలాలు ఉన్న వ్యక్తి ఎవరైనా ఉన్నారా?. ఈడీ విచారణకు నేను హాజరవుతా. వాళ్లు అడిగిందానికి సమాధానాలిస్తా. కానీ, నాకు రక్షణ కావాలి. కఠిన చర్యలు తీసుకోకుండా ఆదేశాలివ్వండి" అని కేజ్రీవాల్ హైకోర్టును అభ్యర్థించారు.విచారణ చేపట్టడం అనేది దర్యాప్తు సంస్థల సాధారణ ప్రక్రియే అని.. మొదటిరోజో, రెండో రోజో అరెస్ట్ చేయడం జరగబోదని.. ముందుగా స్టేట్‌మెంట్‌లను రికార్డు చేయడం లాంటి చేపడుతుందని.. అరెస్ట్ చేస్తే కారణాలను సైతం వివరిస్తుందని కోర్టు కేజ్రీవాల్‌కు తెలిపింది. సమన్ల ప్రకారం ఆయన హాజరైతే స్థితిగతులను తెలుసుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అయినా అరెస్టు



ఊహిస్తే తగిన చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని ప్రశ్నించింది.అయితే.. ఇప్పుడు దర్యాప్తు సంస్థలు అలాంటి పద్ధతులు పాటించడం లేదని.. కొత్త తరహాలో వ్యవహరిస్తున్నాయని సింఘ్వీ బెంచ్ ముందు వాదించారు. మరోవైపు నిందితుడిగానో, అనుమానితుడిగానో కేజ్రీవాల్ పేరును ప్రస్తావించకుండా ఈడీ సమన్లు పంపిందని సింఘ్వీ బెంచ్ వద్ద ప్రస్తావించారు. పిటిషన్‌పై వాదనలు ఇంకా కొనసాగుతున్నాయి. మరోవైపు.. బుధవారం కేజ్రీవాల్ దాఖలు చేసిన మరో పిటిషన్ విచారణ సందర్భంగా.. ఈడీ ఎదుట ఎందుకు హాజరుకావడం లేదని హైకోర్టు ప్రశ్నించింది. అయితే.. ఎన్నికల వేళ తనను అరెస్ట్ చేస్తారనే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని.. అందుకే హాజరు కావడం లేదని ఆయన స్పష్టం చేశారు

# గ్రూప్-1 మెయిన్స్.. సింగిల్ జడ్జి తీర్పుపై హైకోర్టు పాక్షిక స్టే




అమరావతి: మార్చి 21 (తరణం బ్యూరో)ఏపీపీఎస్సీ గ్రూప్-1 అంశంలో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చి ఉత్తర్వులపై రాష్ట్ర హైకోర్టు పాక్షిక స్టే విధించింది.తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఉద్యోగంలో ఉన్నవారికి యథాతథ స్థితిని కల్పించింది. గ్రూప్ -1 మెయిన్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. మెయిన్స్ రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని అందులో పేర్కొన్నారు. దీనిపై ఏపీపీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ చేశాయి.విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. తాజాగా పాక్షిక స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 27కి వాయిదా వేసింది.

# సార్వత్రిక ఎన్నికల వేళ.. ఈసీ బదిలీల వేటు

దిల్లీ: మార్చి 21 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం బదిలీల వేటు కొనసాగిస్తోంది. తాజాగా అస్సాం, పంజాబ్‌లోని జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారుల్ని బదిలీ చేసింది.ప్రముఖ రాజకీయ నాయకులతో బంధుత్వం ఉన్న అధికారులను ఆ విధుల నుంచి పక్కనపెట్టామని తెలిపింది. ఆ పోస్టులు ఐఏఎస్, ఐపీఎస్ కేడర్ అధికారులకు కేటాయించినవి కావడంతో ఈ చర్యలు తీసుకుంది. అలాగే పంజాబ్, ఒడిశా, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో నాన్ ఎన్‌కేడర్ జిల్లా మేజిస్ట్రేట్లు(%ఐవీ%), ఎస్పీ(%వ్రా%)లను ఇతర విభాగాలకు మార్చాలని ఆయా ప్రభుత్వాలకు సూచించింది. (ఇటీవల పశ్చిమ్ బెంగాల్ డీజీపీతో పాటు 6 రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులను తప్పించిన సంగతి తెలిసిందే. వారితోపాటు రెండు రాష్ట్రాల్లో సాధారణ పరిపాలనశాఖ కార్యదర్శులను బదిలీ చేసింది. ఎన్నికలకు సంబంధంలేని విధులకు డీజీపీ రాజీవ్ కుమార్‌ను బదిలీ చేయాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఈసీ ఆదేశించింది. ఆయనకు జూనియర్‌గా ఉన్న అధికారిని డీజీపీగా తాత్కాలికంగా నియమించాలని సూచించింది. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, గుజరాత్, ఝార ండ్, హిమాచల్ ప్రదేశ్,

ఉత్తరాఖండ్ హోంశాఖల కార్యదర్శులపైనా ఈసీ వేటు వేసింది. వీరంతా ముఖ్యమంత్రి




కార్యాలయంతోపాటు మరో చోట విధులను నిర్వర్తిస్తున్నారని పేర్కొంది. దీనివల్ల ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికతకు భంగం కలుగుతుందని భావించినట్లు వెల్లడించింది. కాగా, ఏడు దశల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 19న తొలివిడత పోలింగ్ జరగనుంది.

# గత హామీలపై బదులిచ్చాకే బస్సు యాత్ర చేయాలి:

**చంద్రబాబు**



అమరావతి: మార్చి 21 (తరణం బ్యూరో)జగన్ గత హామీలపై బదులిచ్చాకే.. బస్సు యాత్ర చేయాలని తెదేపా అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా ఆయన పోస్టు చేశారు.ఐదేళ్ల పదవీ కాలాన్ని దోపిడీకి వెచ్చించారని విమర్శించారు. 99 శాతం హామీల అమలు అనే జగన్ మాట బూటకమని విమర్శించారు. విశ్వసనీయతపై సీఎం కబుర్లు అతిపెద్ద నాటకమంటూ ధ్వజమెత్తారు. జగన్ మోసాలపై తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విడుదల చేసిన వీడియోను చంద్రబాబు రీపోస్టు చేశారు

# చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ

హైదరాబాద్: మార్చి 21 (తరణం బ్యూరో)తెదేపా అధినేత చంద్రబాబు తో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు. ఎంపీ, మిగిలిన ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై ఇరువురూ మాట్లాడుకున్నారు.ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి ప్రచార వ్యూహంపై నేతలిద్దరూ సుమారు గంటపాటు చర్చించుకున్నారు. ఇప్పటికే తెదేపా 128 శాసనసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరో 16 పెండింగులో

ఉన్నాయి. 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. పెండింగులో ఉన్న శాసనసభ స్థానాలు, ఎంపీ అభ్యర్థులను నేడో రేపో తెదేపా ప్రకటించే అవకాశముంది. ఈ నేపథ్యంలో చంద్రబాబుతో పవన్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.



# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా దారా పారేశి.



మదనపల్లె మార్చి 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన దారా పారేశి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ దారా పారేశి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషి చేశారని కొనియాడారు. ఆయన కష్టాన్ని గుర్తిస్తూ పార్టీ అధిష్టానం ఈ పదవిని అప్పగించిందన్నారు. ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పదవికి ఆయన వన్నె తీసుకొస్తారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం దారా పారేశి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ఏపీసీసీ అధ్యక్షులు వై.ఎస్.షర్మిలమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సాకే శంకర్, వేల్పుల శ్రీధర్ ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు త్వరలో జరగబోవు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో వై.ఎస్.షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం సంతరించు కుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి పట్టణ కిసాన్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు టైలర్ మధు లు పాల్గొన్నారు.

# నేను క్షయవ్యాధి బారినపడి ఆవ్యాధిని నయంచేసుకున్న వ్యక్తిని

## -విజయబాబు నైట్ సెల్టర్ ఓల్డ్ ఏజ్ హెూమ్, ఓల్డ్ రిమ్స్ కడప.




కడప, చిన్న చౌక్, మార్చి–21–(తరణం విలేఖరి)– స్థానిక పాతరిమ్స్ నైట్ సెల్టర్ నందు జరిగిన కార్యక్రమంలో ఓల్డ్ ఏజ్ హెూమ్ లోని నైట్ షెల్టర్ ఉంటున్న విజయబాబు మాట్లాడుతూ నేను గతరెండు సంవత్సరాలక్రితం క్షయవ్యాధి బారినపడిన వ్యక్తినని గతంలో ఇదేవిధంగా మన నైట్ సెంటర్ కొచ్చి క్షయనియంత్రణ అధికారులు క్షయవ్యాధి పైనఅవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది.అందులో అనుమానం ఉన్నటువంటి వ్యక్తులదగ్గర గళ్ళను సేకరించడం జరిగింది. అలా సేకరించినటువంటి వారిలో ఎనిమిదిమంది మన నైట్ సెంటర్ నుండి గల్లలు పట్టించడం జరిగింది. అందులో నేను కూడా ఒకడిని,కానీ మిగతా ఏడుగురికి క్షయవ్యాధి లేదని నిర్ధారణ అయింది. నేను ఒక్కడినే క్షయవ్యాధి బారిన పడినానని గల్లపరీక్ష చేసుకున్న అనంతరం నాకు తెలిసిందని, అదే కాకుండా నాకు షుగర్ వ్యాధి ఆధీనంలో లేకపోవడంవల్ల క్షయవ్యాధి బారిన పడినానని నాకు అర్థమైంది. పైన తెలిపిన ఈ అధికారులు మనదగ్గరికి రానట్లయితే ఈరోజు నేను మీ ముందు మాట్లాడడానికి ఉండేవాడినికానని ఆయన తన మాటలద్వారా తనతో ఉన్నటువంటి ఓల్డ్ ఏజ్ హెూమ్ సభ్యులకి తెలియజేయడం జరిగింది. క్షయ నియంత్రణ అధికారులకు నేను సర్వదా, సర్వత్రా రుణపడి ఉన్నానని తెలియజేసుకుంటున్నాననని తెలిపారు. నాకు ప్రధానమంత్రి నిశ్చయపోషణ యోజన పథకంద్వారా నెలకు 500 రూపాయలు చొప్పున నా వ్యక్తిగత అకౌంట్ నందు జమచేయబడిందని ఆయన తెలియజేశారు. మీరుకూడా ఇక్కడ వచ్చినటువంటి అధికారులు చెప్పేటటువంటి అన్ని అంశాలను విని వారు చెప్పేటటువంటి ప్రతివిషయాన్ని ఇతరులకు తెలియజేసుకుంటూ మనల్నిమనం కాపాడుకుంటూ ఇతరులను కూడా కాపాడేటటువంటి పనికి ముందుకు రావాలని ఆయన



ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ క్షయ వ్యాధి మానవాళికి వచ్చే జబ్బులలో చాలా భయంకరమైనదని, వీటికి చిన్న, పెద్ద, స్త్రీలు, పురుషులు, ఉన్నవారు, లేనివారు, పల్లెవాసులు, పట్నవాసులు అనే తేడాలులేకుండా అందరికీ రావచ్చునని తెలిపారు. క్షయ ఒక భయంకరమైన అంటువ్యాధి. క్షయ వ్యాధి ఎలాంటి వారికి ఎక్కువగా వచ్చుననే విషయాన్ని వివరించారు.ఇందులో జన సామర్థ్యం ఎక్కువగా ఉండి సరిపడ గాలి, వెలుతురులేని వారికి, మురికి వాడల్లో నివసించే వారికి, వ్యాధి నిరోధక శక్తి లేనివారికి, విద్య లేని వారికి, పొగాకు తాగేవారికి, మద్యం సేవించేవారికి, బీడీ కార్మికులకు, సున్నం, సిమెంట్, దుమ్ము, ధూళీగల ఫ్యాక్టరీలలో పనిచేసేవారికి , షుగర్ వ్యాధిగ్రస్తులలో ఈ క్షయవ్యాధి ఎక్కువగా వస్తుందని తెలిపారు. దగ్గు వచ్చినప్పుడు నోటికి గుడ్డ అడ్డు పెట్టుకోవాలి ఎక్కడపడితే అక్కడ ఉమ్మివేయరాదు క్షయరోగికి సంబంధించిన కుటుంబ సభ్యులు తప్పనిసరిగా గల్లపరీక్షలు చేయించుకోవాలి, మందులు సక్రమంగా చెప్పిన విధంగా క్రమంగా వాడాలి,వ్యాధి లక్షణాలు తగ్గినప్పటికీ వైద్యం, మందులు ఆపరాదు. మందులు వాడే సమయంలో రియాక్షన్ లాంటివివస్తే భయపడకుండా తప్పక డాక్టర్ను సంప్రదించాలి. డాక్టర్ చెప్పినట్లు నడుచుకోవాలని ఆయన తెలియజేశారు. భారత దేశ%శీ%లో ప్రతిరెండు నిమిషాలకు ఇద్దరు చనిపోతున్నారు. ఈ వ్యాది లక్షణాలు రెండువారాలకు మించి యడతెరిపిలేని దగ్గు,సాయంకాలం పూట జ్వరం, దగ్గినప్పుడు గళ్ళ లో రక్తం పడడం, క్రమంగా బరువు తగ్గడంతో పాటు ఆకలి మందగించడం జరుగుతుంది. వ్యా దిగ్రస్తుడు దగ్గడం, తుమ్మడం వలన క్రిములు గాలిలో కలవడం ఆగాలిని ఆరోగ్యవాంతులు పీల్చుకోవడం వలన వస్తుందని తెలిపారు. వ్యాది విస్తరించకుండా ఉండడానికి, వ్యాధి గ్రస్తులను గుర్తించడం, గుర్తించిన వ్యక్తులకు గల్లపరీక్ష చేయించడం, అందులో నిర్ధారణ అయినవారికి వెంటనే మందులుపెట్టడం మరియు ఫాలోఆఫ్ లు చేయించడం వలన ఈ వ్యాధి తీవ్రతను తగించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు , సీనియర్ ట్రీట్మెంట్ లాబ్ సూపర్వైజరస్ ప్రసన్న కుమార్, ధనుంజయ ధనుంజయ , మరియు సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్స్ బి సుబ్బరాయుడు ,శ్రీధర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆప్కో వస్త్రాలపై రిబేటు

## -30 శాతం నుండి 50 శాతం వరకు రిబేటు

కడప మార్చి 21 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆప్కో కడప డివిజన్ నందు ఉన్న చేనేత వస్త్ర అభిమానులకు ఉగాది, రంజాన్ మరియు శ్రీరామనవమి పండుగల సందర్భముగా ఆర్. పవన మూర్తి, ఐ టి ఎస్ , వైస్ చైర్మన్ %ఢ% మేనజింగ్ డైరెక్టర్, విజయవాడ కేంద్ర కార్యాలయం వారు అన్ని చేనేత వస్త్రములపై 30 శాతం , ఎంపిక చేసిన చేనేత వస్త్రములపై 50 శాతం ప్రత్యేక తగ్గింపు ఇవ్వవలసినదిగా అనుమతించి యున్నారు . క్లియరెన్స్ సేల్స్ కౌంటర్ నందు (కడప హెడ్ పోస్ట్ ఆఫీస్ ప్రక్కన ) అన్ని రకముల చేనేత వస్త్రములపై 1o1 మరియు 1o2 విక్రయాలు జరుపుటకు అనుమతించి యున్నారు కావున చేనేత వస్త్ర అభిమానులు మీ సమీపంలోని ఆప్కో విక్రయశాలలను సందర్శించి (కడప, పులివెందుల, రాయచోటి, రాజంపేట మరియు కోడూర్ ) మా దగ్గర మాధవరం, రాజమండ్రి, బందరు, వెంకటగిరి, చీరాల, ఉప్పాడ చీరలు , పొందూర్ షర్టింగ్, పట్టు మరియు కాటన్ దోవతులు, టవళ్ళు అన్ని రకముల చేనేత వస్త్రములను కొనుగోలు చేసి చేనేత పరిశ్రమను మరియు చేనేత కళాకారులను ప్రోత్సహించవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము అని అన్నారు.

# ప్రేమ విఫలమై యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య



లక్కిరెడ్డిపల్లె మార్చ్ 21 తరణం విలేఖరిప్రేమ విఫలమై మహేష్ (19) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం, బి ఎర్రగుడి గ్రామం, కాపుపల్లెలో చోటుచేసుకుంది. స్థానికులు బంధువులు హుటాహుటిన లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం కొరకు లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మహేష్ మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు.

# సైకో జగన్ రెడ్డి వలన భూ హక్కులు కోల్పోతున్న రైతులు

## : కొణతాల వెంకటరావు ఆక్షేపన

(అనకాపల్లి.మార్చి21,తరణం ప్రతినిధి)జగన్ రెడ్డి ప్రవేశపెట్టిన టైటిలింగ్ యాక్ట్ పెనుభూతం కోరలనుంచి ప్రజలారా మీ ఆస్తులను,మిమ్మల్ని మీరు కాపాడుకోవాల్సిన పరిస్థితి %శీ%ఏర్పడిందని,ఇప్పటికే భూముల్లో సర్వే రాళ్లపైజగన్ బొమ్మ వేసుకున్నారని,మీ భూములు పట్టాదారు పుస్తకాలపై జగన్ ఫోటో వేసుకున్నారని,ఇటువంటి నియంతను మరలా ముఖ్యమంత్రిని చేస్తే ప్రజలకు రక్షణ ఉండదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోయిన నెలలో అమల్లోకి తెచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు,2022 (ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల చట్టం,2022) ప్రజల పాలిట యమపాశం కాబోతుందని,స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల పాటు ప్రజలతో మమేకమై సేవలు చేసిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ,రెవిన్యూ వ్యవస్థ,న్యాయ వ్యవస్థ ఇక ముందు మూతపడబోతున్నాయని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు.పైన తెలిపిన చట్టం ప్రకారం భూ ప్రాధికార సంస్థ,టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టి ఆర్ ఓ) నియమితమైన తరువాత ప్రజల తాలూకు స్థిరాస్తులన్నీ అట్టి టి ఆర్ ఓ పరిధిలోకి పోతాయని,మన హక్కు కోల్పోతామని,మీ అమ్మాయికి మీరు పొలం ఇస్తూ దానపట్టా దస్తావేజు వ్రాయించాలంటే టి ఆర్ ఓ నుంచి అనుమతి పొందాలని,మీ అవసరాలకి మీ ఆస్తి అమ్ముకోవాలంటే టి ఆర్ ఓ అనుమతి కావాలి. మీరు బాకీ రాబట్టుకోవడానికి కోర్టు నుంచి తనఖా డిక్రీ పొందితే దాన్ని,టి ఆర్ ఓ దగ్గర తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి.సదరు డిక్రీని అమలుపరచమని కోర్టుకు వెళ్లాలంటే టి ఆర్ ఓ నిరభ్యంతర పత్రం ఇవ్వాలని,మీరు స్థిరాస్తి కొనుక్కుంటే రిజిస్ట్రేషన్ %స్త్ర%చేయించుకున్న తరువాత దాన్ని టి ఆర్ ఓ దగ్గర తిరిగి నమోదు చేయించుకోవాలని మీ ఆస్తికి సంబంధించి టి ఆర్ ఓ చేసినదే తుది నిర్ణయమని,దానిని మీరు సాధారణ సివిల్ కోర్టులలో సవాలు చేయడం కుదరదని మీ ఆస్తిని గాని టి ఆర్ ఓ ఎట్టి పరిస్థితులలోనైనా తన వద్ద నున్న వివాదాల నమోదు రిజిస్టర్ లో కనుక చేర్చినట్లైతే సదరు చేరికను మీరు హై కోర్టులో తప్ప క్రింది కోర్టులలో సవాలు చేయడానికి వీలుకాదని వెంకటరావు అన్నారు.టి ఆర్ ఓ నియమితమైన తరువాత పెండింగులో ఉన్న దావాలను కూడా టి ఆర్ ఓపరిధిలో ఉంచి నమోద చేయించుకోవాలని,మీకు బిన్నంగా ఏదైనా కోర్టు తీర్పు వచ్చిన తరువాత మీరు సదరు తీర్పును పై కోర్టులో అప్పీల్ చేయాలనుకుంటే టి ఆర్ ఓ దగ్గర ముందు నమోదు చేయించుకుని సదరు ధృవపత్రమును సదరు అప్పీలుతో జతపరచి మాత్రమే అప్పీలు చేసుకోగలుగుతారని పై సందర్భాల్లో టి ఆర్ ఓ గనుక %శీ%మీ వివాదాన్ని నమోదు చేసి సర్టిఫికెటు ఇవ్వకపోయినట్లైతే మీరు వేసిన దావాకాని, అప్పీలు కానీ చెల్లకుండా పోతాయని,మీ ఆస్తికి సంబంధించి మీరెవరికైనా పవర్



ఆఫ్ అటార్నీ ఇస్తే సదరు విషయాన్ని టి ఆర్ ఓ దగ్గర నమోదు చేయించుకోవాలని,ఇన్ని మాటలు అనవసరం. మీ ఆస్తికి సంబంధించి ఇక ముందు మీరు ప్రతిక్షణం టి ఆర్ ఓ కనుసన్నల్లో బ్రతకాల్సుంటుందని వెంకటరావు వ్యాఖ్యానించారు. నోబుల్ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు అందరూ కలిసి లక్ష మందికి పైగా చేయలేని పనుల్ని ప్రభుత్వం నియమించబోయే ఏ మాత్రం న్యాయ పరిజ్ఞానం లేని ఐదు లేక ఆరు వందలమంది టి ఆర్ ఓ లు చక్కబెట్ట గలరనుకోవడం హాస్యాస్పదం. ఇదెలా అంటే రోగులు ఎక్కువయ్యారని ఆసుపత్రులన్నింటిని మూసేసి పసర మందులిచ్చే, తాయత్తులుకట్టే నాటు వైద్యుల దగ్గరికి రోగాన్ని నయం చేయించడానికి పంపించినట్టవుతుందని కంటి ముందున్నది పెను

ఉపద్రవం. కానుకోకుంటే జరిగేది సకల వినాశనం.ఈ సమస్య ప్రజలందరిదని పరిష్కరించుకోవాల్సిన బాధ్యత మేధావులు, న్యాయవాదులు, జర్నలిస్ట్ లదే కాదు, మన ప్రజలందరిది కూడా,అందుకే అందరూ అవగహన తో సైకో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపడానికి ఉద్యమించండి.మీ ఆస్తులు పరిరక్షించు కొవడానికి రానున్న ఎన్నికల్లో వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేసి బుద్ధి చెప్పాలని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని ప్రకటించారని వెంకటరావు సత్యనారాయణ అన్నారు.

# బావిలో దూకి వివాహిత ఆత్మహత్య



లక్కిరెడ్డిపల్లె, మార్చ్ 21 తరణం విలేఖరిమండలంలోని కస్తూరిరాజుగారి పల్లి కస్పాకు చెందిన వంటేరు లక్ష్మీదేవి(27) గురువారం తెల్లవారుజామున బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు లక్కిరెడ్డిపల్లె పోలీసులు పోస్టుమార్టం కొరకు లక్ష్మీదేవి మృతదేహాన్ని లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సేంద్రియ, జీవన ఎరువుల పై రైతులకు అవగాహన సదస్సులు.

## నవభారత్ ఫర్టిలైజర్స్ ఫిల్డ్ ఆఫీసర్ కె. సుదర్శనాచారి.

మదనపల్లి మార్చి 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సేంద్రియ మరియు జీవన ఎరువుల వినియోగం పైరైతులకు అవగాహన సదస్సుల ద్వారా చైతన్య పర్చడం జరుగుతోందని నవభారత్ ఫర్టిలైజర్స్ ఫిల్డ్ ఆఫీసర్ కె. సుదర్శనాచారి అన్నారు. గురువారం నిమ్మనపల్లి మండలం లో అయ్యవారిపల్లి, నిమ్మనపల్లి మరియు పూజారి పల్లి లో అవగాహనా సదస్సు లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కె. సుదర్శనాచారి మాట్లాడుతూ సేంద్రియ, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించడం తో పాటు అధిక దిగుబడులను పొంద వచ్చునని వివరించారు. నవ భారత్ ఫర్టిలైజర్స్ రైతులకు అందించే సేంద్రియ ఎరువుల వాడకం వలన అధిక పూత మరియు దిగుబడులను అందిస్తాయనియన్నారు. పంటల సాగులో రసాయన ఎరువులు వినియోగం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవడం తో పాటు కాల క్రమంలో సాగు భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి ని వివరించారు. అలాగే మానవ, జంతు జాతులకు ముప్పు కలిగిస్తాయిని సూచించారు. పర్యవరణ కాలుష్యాన్ని పెంచుతాయని చెప్పారు. జీవన ఎరువుల వేయడం వలన భూమిలోని మిత్ర పురుగులు, సుక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు పంటకు కావలసిన పోషకాలను అందించి వ్యాధి నిరోధిక శక్తిని పెంచుతాయని వెల్లడించారు. నవ భారత్ ఫర్టిలైజర్స్ సంస్థ గత 20 సంవత్సరాల నుండి సేంద్రియ, జీవన ఎరువును అందిస్తు గ్రామీణ రైతులకు అండగా ఉంటు సేంద్రియ




వ్యవసాయాన్ని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెని ప్రతినిధులు జూనియర్ ఎండిఈ కె.సుదర్శనాచారి, డిడిఎస్ఎం సురేష్, , మరియు టి యం గంగా ప్రసాద్, రైతులు పాల్గొనారు.

22.03_Thur-Tharanam 1-8.qxd 3/21/2024 7:46 PM Page 3



# పాఠశాల విద్యా హక్కుచట్టం నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు

**-అర్హతపరీక్ష నిర్వహించబోతున్న జాగృతి ఇంటర్నేషనల్ ,శ్రీ చక్ర పాఠశాలలపై క్రమశిక్షణచర్యలు తీసుకోవాలి.**

**-విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖధికారి అనురాధకు వినతిపత్రం.**

కడప, చిన్న చౌక్, మార్చి -21-(తరణం విలేఖరి)-పాఠశాల విద్యాహక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా జూన్ లో ప్రారంభమయ్యే పాఠశాలలకు ముందస్తుగానే అక్రమంగా ప్రతిభా పరీక్షలు కడపనగరంలోని జాగృతి ఇంటర్నేషనల్ పాఠశాల, ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ చక్రపాఠశాల నిర్వహిస్తున్నారని విచారణజరిపి ఆయా పాఠశాలలపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఛాంబర్ లో డీఈఓ అనురాధకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,పిఎస్ యు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరాయుడు, ఎఐఎస్ బి రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.జయవర్ధన్ లు మాట్లాడుతూ.. కడపనగరంలోని జాగృతి ఇంటర్నేషనల్ పాఠశాల, ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ చక్ర పాఠశాల యాజమాన్యాలు వచ్చేఆదివారం మరియు సోమవారాలలో (24,25తేదిలలో) ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహిస్తున్నారని ఆధారాలతోసహా వివరాలువారు సమర్పించారు. కడపనగరంలోని జాగృతి పాఠశాల అయితే ఒక్కొక్క విద్యార్థి దగ్గరనుండి వందరూపాయలవరకు అక్రమంగా వసూలుచేశారన్నారు. అనధికారికంగా కడప డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు డిప్యూటీ డిఈఓ కృష్ణప్పలు ఆ యాజమాన్యాలకు



వత్తాసు పలుకుతూ అనుమతులు ఇచ్చారని మండిపడ్డారు.ఇలా అక్రమంగా ప్రతిభ అర్హతపరీక్ష పాఠశాల విద్యా హక్కుచట్టం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడంవలన ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖధికారులు స్పందించి ఆ పాఠశాలల్లో జరిగే ప్రతిభాపరీక్షను అడ్డుకోకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్, ఎఐవైఎల్ రాయలసీమ ఇంచార్జ్ ఓబయ్య,పిడియస్ యు నగరనాయకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బరాకుండాహోమియోపతి మందుల పంపిణీ.




కమలాపురం, మార్చి 21(తరణం విలేకరి) కమలాపురం నగర పంచాయతీలోని అప్పయపల్లె ఎలిమెంటరీ స్కూల్ నందు డాక్టర్ షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో హొమియోపతి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. హొమియోపతి పై అవగాహన నిర్వహించారు మరియు వడదెబ్బ నివారణకు హొమియోపతి న్యూట్రిమోరే 200 మంది నుపంపిణీ చేసారు.అప్పాయపల్లి ప్రాథమిక పాఠశాల మరియు ఉర్దూపాఠశాలలోఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా, ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరు లో ఎన్నికలు కోడ్ ఉల్లంఘన..





నెల్లూరు మార్చి 21(తరణం బ్యూరో ఎన్. వెంకటరత్నం )దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా... రాష్ట్రంలో పూర్తిస్థాయిలో కోడ్ అమలుకు నోచుకోవడం లేదు.. అడుగడుగునా..వైకాపా కోడ్ ఉల్లంఘిస్తున్నా .. సంబధిత అధికారులు పట్టించుకోవడం లేదు..గూడూరు మండలంలోని చెన్నూరు రహదారిపై వైకాపా జెండాలు రెప రెపలాడుతున్నా చర్యలు లేవు..అలాగే గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న టిడ్కో ఇళ్ళ సముదాయానికి వైకాపా జెండా రంగులు అలాగే ఉన్నాయి.ఆ రంగులకు అధికారులు తెల్ల సున్నం వేయకపోవడం గమనార్హం..ఎన్నికల నేపధ్యంలో కోడ్ ను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పదే పదే చెబుతున్నా ...స్థానిక అధికారులు కొందరు వైకాపాకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.. ఇకనైనా ఉన్న తాధికారులు స్పందించి ఎన్నికల కోడ్ ను తూచ తప్పకుండా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అనాధ మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించిన హెల్పింగ్ మైండ్స్.

**మానవత్వం పరిమళించేలా సేవలు.**

**అబూబక్కర్ సిద్దిక్**

మదనపల్లి మార్చి 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణంలో చిత్తు కాగితాలు ఎరుకుంటు జీవనం సాగించే భార్య భర్తలలో భార్య అనారోగ్యంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. దహన సంస్కరాల కోసం వారి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఆమె భర్త తల్ల డిల్లిపోయాడు. ఆత్మ బంధువులు గా మేమున్నాం అంటూ అతనికి ధైర్యం చెప్పి, దహన సంస్కరాలకు అయ్యే పూర్తి ఖర్చు భరించి, అంబులెన్స్ మాట్లాడి, హిందు సాంప్రదాయ బద్దంగా ఆమె దహన సంస్కరాలు హెల్పింగ్ మైండ్స్ బృందం నిర్వహించింది. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం కరోనా తో పోరాడుతూ తనువు చాలించిన 917 కరోనా మృతదేహాలను వారి వారి మత సాంప్రదాయ బద్దంగా అంత్యక్రియలు నిర్వహించిన హెల్పింగ్ మైండ్స్ బృందం. అనాధ మహిళ దహన సంస్కరాలు నిర్వహణలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్, సంస్థ



సభ్యులు కిరణ్, ఇలియాజ్, పురుషోత్తం, సాంబ లు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు

రాజంపేట.మార్చి.21 (తరణంప్రతినిది)నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా తిరుమల నుండి రాజంపేట మీదుగా బద్వేల్ వెళుతున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరికి టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గురువారం వెంకటరాజంపేట వద్ద భువనేశ్వరి కోసం టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు వర్గీయులు పెద్ద ఎత్తున వెంకటరాజంపేట కనక దర్గమ్మ ఆలయం వద్దకు చేరుకొని ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. ఐతే, భువనేశ్వరి రాగానే బానాసంచా పేల్చుతూ గజమాలతో స్వాగతం పలికారు. కానీ భువనేశ్వరి ప్రసంగించకుండానే వెంటనే బయలుదేరి వెళ్లారు. గతంలో నీటి ప్రాజెక్టుల సందర్శనార్థం చంద్రబాబు నాయుడు పర్యటించినప్పుడు కూడా సిద్దవటం వరకు వచ్చిన బాబు రాజంపేటలో అన్నమయ్య వరద ప్రాజెక్ట్ ను సందర్శించకుండా వెళ్లారు. లోకేష్ బాబు సైతం యువగళం పాదయాత్రలో సిద్దవటం నుంచి అటే వెనుతిరిగారు. టీడీపీ అధిష్టానం వైఖరి టీడీపీ శ్రేణులలో పలు అనుమానాలకు తావిస్తోంది. పొత్తులో భాగంగా రాజంపేట నియోజకవర్గం జనసేనకు కేటాయించే ఉద్దేశ్యం ఉండటం వలనే రాజంపేట



నియోజకవర్గం పట్ల టీడీపీ అధిష్టానం ప్రత్యేకంగా చూడటం లేదనే వాదన కూడా వినిపిస్తోంది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజీఆర్ టాలెంట్ మీట్-24 పోస్టర్ విడుదల




రాజంపేట.మార్చి.21 (తరణం ప్రతినిధి)రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సీజీఆర్ టాలెంట్ మీట్ -24 పోస్టర్ ను కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజీఆర్ టాలెంట్ మీట్ నందు టెక్నికల్ సింపోజియం, ప్రాజెక్ట్ ఎక్స్ ఫో, పోస్టర్ ప్రజెంటేషన్, కల్చర్ ఈవెంట్స్, స్పాట్ ఈవెంట్స్ అనే అంశాలు కలవని, ఈ కార్యక్రమం ఏప్రిల్ 3,4 లలో జరగనుందని, ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులలో వ్యక్తిగత నైపుణ్యం పెరుగుతుందని, అన్ని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని, కావున బిటెక్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ డాక్టర్ ఎం సుబ్బారావు, డాక్టర్ ఓ హేమకేశవులు, అసోసియేట్ ప్రొఫెసర్, ఈఈఈ విభాగం, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ నూకా సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన బిజెపి రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రావడం తథ్యం..

**నూతనంగా బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభించిన..**

**మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప**



నెల్లూరు మార్చి 21(తరణం బ్యూరో )టిడిపి,జనసేన,బీజేపీ కలయిక సూపర్ హిట్ కాంబినేషన్ అని, రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం తథ్యమని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు.గూడూరు రెండో పట్టణ పరిధిలోని విందూరు రోడ్డులో నూతనంగా బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం ఎన్డీపే కూటమి నాయకులతో ఆయన చర్చించారు.గూడూరు



రెండోపట్టణ పరిధిలోని విందూరు రోడ్డు మార్గంలో నూతనంగా బీజేపీ కార్యాలయాన్ని నాయకులు ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ తో పాటు బీజేపీ, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు. నియోజక వర్గ రాజకీయ పరిణామాలపై ఎన్డీఏ కూటమి నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో జనసేన, బీజేపీ నాయకులు,కార్యకర్తల సహకారంతో విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో వైకాపాను సాగనంపాలని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు బాలక్రిష్ణమ నాయుడు, సన్నారెడ్డి దయాకర్ రెడ్డి,సురేష్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,పనబాక కోటేశ్వర రావు,కోటా రెడ్డి, బిందు మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

22.03_Thur-Tharanam 1-8.qxd 3/21/2024 7:46 PM Page 4



# నారా భువనేశ్వరి కి గణ స్వాగతం

## బత్యాల ఆధ్వర్యంలో టిడిపి కుటుంబసభ్యులు



రాజంపేట.మార్చి.21 (తరణం ప్రతినిధి) నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం రాజంపేట నియోజకవర్గం మీదుగా బద్వేల్ కు వెళ్తుండగా రాజంపేట నియోజకవర్గం వెంకటరాజంపేట లోని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల రాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయుకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెను ఆహ్వానిస్తూ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పదాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే అన్ని హామీలను పూర్తి చేసి చూపిస్తా.

**జిల్లా కేంద్రానికి రానన్ని నిధులను మదనపల్లికు కేటాయించాం.**

**సాగు తాగునీటితో పాటు మదనపల్లెలో పరిశ్రమలు ఏర్పాటుకు గట్టి ప్రయత్నం చేస్తాం.**

**మదనపల్లి కి రింగ్ రోడ్డు ను ఏర్పాటు చేస్తాం.**

**బిటి యూనివర్సిటీ మరియు మెడికల్ కళాశాలతో మదనపల్లెకు గుర్తింపు తెస్తాం.**

**రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి.**



మదనపల్లి మార్చి 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే అన్ని హామీలను పూర్తి చేసి చూపిస్తామని రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జెసియం కమ్యూనిటీ హాల్ నందు, వివిధ అసోసియేషన్ లో కుల సంఘాలు, ప్రజా సంఘాలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రానికి రానన్ని నిధులను మదనపల్లికు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. తాగు, తాగునీటితో పాటు మదనపల్లెలో పరిశ్రమలు ఏర్పాటుకు గట్టి ప్రయత్నం చేస్తామని చెప్పారు. అంతే కాకుండా మదనపల్లి కి రింగ్ రోడ్డు ను ఏర్పాటు చేసి అన్ని వైపు ల రహదారులతో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. అదే విదంగా మదనపల్లి కి తల మానికంగా బిటి కళాశాల యూనివర్సిటీ ఏర్పాటు చేయడమే కాకుండా మెడికల్ కళాశాల తో మదనపల్లెకు ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలు గత పది సంవత్సరాలుగా తమకు అవకాశం ఇచ్చారని అందుకు రుణపడి ఉంటానన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి తనను ఆశీర్వదిస్తే ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్న అన్ని అభివృద్ధి పనులను పూర్తిచేసి చూపిస్తానని చెప్పారు. గాలేరు నగరి పైప్ లైన్ పనులకు సర్వే పనులు పూర్తి చేసి, టెండర్లు పిలవడం జరిగిందన్నారు. తద్వారా సాగునీటిని మూడు రెట్లు అధికంగా తీసుకురావడానికి ఆకాశముంటుందని దింతో చెరువులను నింపుకొనే వీలు కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే గండికోట పైప్ లైన్ పనులు మొదలయ్యాయిని, దీంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. మదనపల్లెకు నీటి సమస్య వల్లే పరిశ్రమలు రాకపోగా ఉన్నవి మూతపడ్డాయని గుర్తు చేశారు. నీటి కోసమే ప్రభుత్వం 8,500 కోట్ల రూపాయలు నాలుగు నియోజకవర్గాలకు ఖర్చు చేయనున్నదని గణాంకాలు వివరించారు. మదనపల్లి జిల్లా ఆసుపత్రి స్థాయిని పెంచడమే కాకుండా ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసి మెడికల్ కళాశాలకు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. అలాగే కేంద్రీయ విశ్వవిద్యాలయం మంజూరు కాగా దానికి తాత్కాలిక భవనం సూచించమన్నారు. అంతే కాకుండా అనంతపురం మదనపల్లి, మదనపల్లి తిరుపతి ఫోర్ లైన్ రహదారుల నిర్మాణం శరవేగంగా జరుగు తున్నాయని దీనికి తోడు మదనపల్లి రింగ్ రోడ్డు ఏర్పాటుకు ఎన్ హెచ్ సర్వే చేస్తోందని చెప్పారు. తమ ప్రభుత్వంలో 230 రోడ్లు నియోజకవర్గంలో వేయడం జరిగిందని, మండలం లో 37 రోడ్లు వివిధ దశల్లో పురోగతి లో ఉన్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ గత ప్రభుత్వ పనితీరుకు ప్రస్తుత ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. అన్ని పథకాలను పారదర్శకంగా అందిస్తున్నట్లు చెప్పారు. గత ఐదు సంవత్సరాలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఆరోగ్యం, విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా సాగు తాగునీటికి వ్యవసాయానికి అభివృద్ధి కి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ మదనపల్లి జిల్లా కేంద్రం చేయలేదన్న విమర్శలను ఆయన సున్నితంగా తిప్పి కొట్టారు. అభివృద్ధి పరంగా మదనపల్లి కి ఎలాంటి నష్టం జరగనివ్వమని అన్ని పనులను పూర్తి చేసి ఎందుకు ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం, మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి, మరియు నియోజక వర్గంలోని ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ల యూనియన్ ప్రతినిధులు, క్రిస్టియన్ మైనార్టీ అసోసియేషన్ ప్రతినిధులు మరియు బార్ అసోసియేషన్ ప్రతినిధులు,ఎన్జీవో సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా కు చీకిల బైలు సర్పంచ్ ప్రభాకర్ సంఘీభావం.

## ద్విచక్ర వాహన ప్రదర్శన.



మదనపల్లి మార్చి 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా కు చీకిల బైలు సర్పంచ్ ప్రభాకర్ సంఘీభావం తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. గురువారం మదనపల్లి మండలం చీకిల బైలు నుండి మదనపల్లి పట్టణం లో ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా స్వగృహం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈసందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ కు షాజహాన్ బాషా అభినందనలు తెలుపుతూ తాను సైతం పార్టీ శ్రేణులతో మమేకమై ద్విచక్ర వాహన ప్రదర్శన లో పాల్గొనడం జరిగింది. అలాగే రానున్న ఎన్నికల్లో విజయం కోసం ఇదే స్ఫూర్తి తో కలసి కట్టుగా పనిచేసి అధినేత చంద్రబాబు నాయుడు కి బహుమతి గా ఇవ్వాలని కోరారు. అలాగే ప్రజల్లోకి సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లి ప్రజల్లో అవగహన పెంపొందించాలని కోరారు. అధికార పార్టీ విమర్శలు తిప్పి కొట్టాలన్నారు. అలాగే మదనపల్లి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి షాజహాన్ భాష పేరు ఖరారు చేస్తే 101 కొబ్బరి టెంకాయలు కొడతామని మొక్కుకొన్న రామసముద్రం మండలం మచ్చువారి పల్లి గ్రామ ప్రజలు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం నందు తెలుగుదేశం నాయకులు టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికిన మహిళలు



ఒంటిమిట్ట మార్చి 21 తరణం విలేఖరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా తిరుపతి నుంచి బద్వేలు వెళుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి కడప జిల్లా కడప చెన్నై ప్రధాన రహదారిపై గల ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన శివాలయం వద్ద తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో శివారెడ్డి, హరినాథ రెడ్డి అధ్యక్షతన ఒంటిమిట్ట మండల పరిధిలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున మహిళలు హాజరై నారా భువనేశ్వరి కి గురువారం ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆమెకు కర్పూర హారతులు ఇచ్చి, శాలువా కప్పి పుష్ప మాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని,మహిళల అభ్యున్నతి కోసం అప్పుడూ ఇప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని నారా భువనేశ్వరి మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, నరసింహులు, రంతూ , షా హుసేన్, శ్రీహరి, బొడిచర్ల శ్రీను, శరత్ రెడ్డి, గంగిరెడ్డి, లక్ష్మీ రెడ్డి, వెంకట రామిరెడ్డి, చౌదయ్య, ఎల్లయ్య, చౌదయ్య, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాఠశాల విద్యా హక్కుచట్టం నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు

**-అర్హతపరీక్ష నిర్వహించబోతున్న జగతి ఇంటర్నేషనల్ ,శ్రీ చక్ర పాఠశాలలపై క్రమశిక్షణచర్యలు తీసుకోవాలి.**

**-విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖధికారి అనురాధకు వినతిపత్రం.**



కడప, చిన్న చౌక్, మార్చి -21-(తరణం విలేఖరి)-పాఠశాల విద్యాహక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా జూన్ లో ప్రారంభమయ్యే పాఠశాలలకు ముందస్తుగానే అక్రమంగా ప్రతిభా పరీక్షలు కడపనగరంలోని జగతి ఇంటర్నేషనల్ పాఠశాల, ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ చక్రపాఠశాల నిర్వహిస్తున్నారని విచారణజరిపి ఆయా పాఠశాలలపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఛాంబర్ లో డీఈఓ అనురాధకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,పిఎస్ యు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరాయుడు, ఎఐఎస్ బి రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.జయవర్ధన్ లు మాట్లాడుతూ.. కడపనగరంలోని జగతి ఇంటర్నేషనల్ పాఠశాల, ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ చక్ర పాఠశాల యాజమాన్యాలు వచ్చేఆదివారం మరియు సోమవారాలలో (24,25తేదిలలో) ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహిస్తున్నారని ఆధారాలతోసహా వివరాలువారు సమర్పించారు. కడపనగరంలోని జగతి పాఠశాల అయితే ఒక్కొక్క విద్యార్థి దగ్గరనుండి వందరూపాయలవరకు అక్రమంగా వసూలుచేశారన్నారు. అనధికారికంగా కడప డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు డిప్యూటీ డిఈఓ కృష్ణప్పలు ఆ యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ అనుమతులు ఇచ్చారని మండిపడ్డారు.ఇలా అక్రమంగా ప్రతిభ అర్హతపరీక్ష పాఠశాల విద్యా హక్కుచట్టం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడంవలన ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖధికారులు స్పందించి ఆ పాఠశాలల్లో జరిగే ప్రతిభాపరీక్షను అడ్డుకోకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్, ఎఐవైఎల్ రాయలసీమ ఇంచార్జ్ ఓబయ్య,పిడియస్ యు నగరనాయకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కడుపులోంచి ఆరు కిలోల కణితి తొలగింపు



రాజంపేట.మార్చి.21 (తరణం ప్రతినిధి)రాజంపేట మండలానికి చెందిన మల్లేశ్వరి అనే మహిళ గర్భసంచి నుంచి ఆరు కిలోల కణితి ని తొలగించామని డాక్టరు శ్రీ కృష్ణ మాలేపాటి తెలిపారు. పట్టణం లోని డాక్టర్ కృష్ణాస్ లైఫ్ ఆసుపత్రి నందు డాక్టరు శ్రీ కృష్ణ మాలేపాటి ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట లో ఇలాంటి శస్త్రచికిత్స జరగడం ఇదే మొదటిసారి అన్నారు. పది సంవత్సరాల నుండి ఆ మహిళ కడుపు నొప్పితో బాధపడుతూ పలు ఆసుపత్రులు తిరిగిందని, ఎక్కడా నయం కాకపోవటంతో తమ ఆసుపత్రికి వచ్చిందని తెలిపారు. ఎంఆర్ఐ స్కానింగ్ ద్వారా గర్భ సంచిలో గడ్డ ఉందని గుర్తించి, రెండు గంటల పాటు శ్రమించి విజయవంతంగా కణితి ని తొలగించామని తెలిపారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



బ్రహ్మంగారి మఠం, మార్చి 21(తరణం విలేఖరి) :మండల పరిధిలో ఉన్న వివిధ ఉన్నత పాఠశాలల నుండి 417మంది విద్యార్థిని, విద్యార్థులు బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని మూడు పరీక్షా కేంద్రాలలో పదో తరగతిపబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని మండల విద్యాశాఖాధికారులుపుల్లయ్య, వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 18 సోమవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 వ తేదీ వరకు జరగనున్నాయన్నారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల్లో 137 మంది, గురుకుల పాఠశాల నందు 170 మంది, కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల నందు 110 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఎవరు సంచరించరాదని, అలాగే పోలీసుల ఆదేశాల మేరకు పరీక్షల వేలల్లో జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పరీక్షలు నిర్వహించు వేళలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఆ సమయాల్లో పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు, ఉపాధ్యాయులు సెల్ ఫోన్లఅనుమతి లేదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థుల హాల్ టికెట్లు వెంట తీసుకువచ్చే వారికే ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రాల వద్ద అబ్జర్వేషన్ అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు.

22.03_Thur-Tharanam 1-8.qxd 3/21/2024 7:46 PM Page 5



# అక్రమ మార్గాల ద్వారా డబ్బు సంపాదించడమే యువత

## రైలు మార్గమే సులువు

శేరిలింగంపల్లి, మార్చి 21 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి డివిజన్ పరిధిలో అక్రమ మార్గాల ద్వారా డబ్బు సులభంగా సంపాదించాలని హైదరాబాద్ నివాసి విక్రమ్ అలియాస్ వివేక అలవాటు పడ్డా నిందితుడు, దొరకకుండా తప్పించుకు తిరుగుచున్నాడు. రాహుల్ ముల్కంజి గిరిలో జగన్నాథ తో పరిచయం ఏర్పడి తక్కువ ధరకు ఐదు వేల నుండి ఆరు వేల వరకు గంజాయిని కొనుగోలు చేయడం ప్రారంభించారు, దానిని అవసరమైన వారికి భారీ ధరకు పదియెను వేలకు విక్రయించడం ప్రారంభించాడు. రాహుల్ ఒడిశా నుంచి హైదరాబాద్ కు గంజాయిని బట్టలలో దాచుకుని రైలులో ప్రయాణిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం వేళలలో జిల్లా టాస్క్ ఫోర్స్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ బృందం నిందితుడిని శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో, శేరిలింగంపల్లి స్టేషన్ పరిధిలో పట్టుకుని పది కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి, ఒక మొబైల్ ఫోన్, వారి వద్ద ఉన్న ఇతర నేరా రోపణలు ప్రధాన పెడలర్ మూలం పరీక్షకు అందుబాటులో లేదు పరారిలో ఉన్న నిందితులను పట్టుకోవడంతో పాటు వినియోగదారులను గుర్తించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొనుగోళు విక్రయాలు జరపాలని ప్రజలకు, విద్యార్థులకు విజ్ఞప్తి, ఎస్.సి.ఎస్ చట్టంలోని సెక్షన్ 31ప్రకారం నిషేధించబడిన మాదక ద్రవ్యాలు, రవాణా, వినియోగం నేరం, పది సంవత్సరాల పాటు జైలు శిక్ష, మరణశిక్ష విధించబడుతుంది. ఇలాంటి అక్రం గంజాయి రవాణాను అరికట్టడంలో పోలీసులకు తెలియ జేయాలని, ప్రజలను కోరారు కోరు. నిందితులను అరెస్టు శ్రీ కృష్ణ ప్రియ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. జిల్లా ప్రొహిబిషన్,



ఎక్సైజ్ అధికారీ, శంషాబాద్ మార్గదర్శకత్వంలో, శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శంషాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్, శంషాబాద్ టీమ్ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలించిన..డీలర్

## ఎన్ఫోర్స్ మెంట్..డీటీ రఘునందన్



శేరిలింగంపల్లి, మార్చి 21 (తరణం ప్రతినిధి):రేషన్ డీలర్ ల అక్రమాలకు పాల్పడటం మోసం, నేరమని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డీటీ మాచన రఘు నందన్ స్పష్టం చేశారు. బుధవారం శేరిలింగంపల్లి తారానగర్ లో ఇటీవల సీల్ వేసిన చౌకా దుకాణాన్ని అయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..కొందరు డీలర్లు రేషన్ దుకాణాలను ఇష్టారాజ్యంగా నిర్వహించడమే గాక ప్రజలకు పంపిణీ చేయాల్సిన రేషన్ ను అధిక ధర చెల్లించి జనం వద్ద కొని, దందా చేసే వాళ్లకు విక్రయిస్తున్నారని అన్నారు. విషయం తాజాగా 346 దుకాణం 346ను తనిఖీ చేయగా వెల్లడయ్యిందన్నారు. దుకాణంలో ఉండాల్సిన నిల్వ లు మాయం కావడం తమను నివ్వెరపరిచిందన్నారు. 90 క్వింటాళ్లకు పైగా బియ్యం దుకాణంలో లేకపోవడంతో ఈ దుకాణాన్ని నిర్వహిస్తున్న డీలర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, పోలీస్ కేసు నమోదు చేసే అవకాశం లేకపోలేదని రఘునందన్ అన్నారు. ప్రజా పంపిణీని ప్రహసనం చేస్తే డీలర్ షిప్ రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన. .బిఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, మార్చి 21 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి జగదీశ్వర్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ లో చేరిన నాయకులు మాజీ ఎస్సి సెల్ అధ్యక్షులు, తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు జంగయ్య, డివిజన్ ఎస్సి సెల్ అధ్యక్షులు కొత్తదొడ్డి జాన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గుండ్ల శ్రీనివాస్, శోభ, సరస్వతీ. ఆధ్వర్యంలో వంద మంది కార్యకర్తలను కాంగ్రెస్ లో చేరారు. ప్రజలకు, మైనార్టీలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉ ంటాం, చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురిస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉ ంటూ, మీతో నడుస్తాం అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లను అభివృద్ధి చేస్తామని అన్నారు. అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని కోరారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల



పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ గా నల్ల సంజీవ రెడ్డి, బాలింగ్ యాదగిరి గౌడ్, నాయకులు పట్వారీ శశిధర్, సంగమేష్, రవి, వెంకట్ కృష్ణ, వల్లి రమణ, లోకేష్, మాజర్, పాండు, శ్రీను, సాయి, శివ, మహిళలు సునీత, పద్మ,ఆశ, అనూష,లావణ్య, లలిత, చంద్రకుమారి, రేణుక, అఖిల, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు జన్మ హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

## కొత్త ఓటర్లు 7078.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నిర్మల్ మార్చ్ 21(తరణం బ్యూరో) ఓటు ప్రతి మానవుని జన్మ హక్కుని దాన్ని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టీసిపేషన్ (స్వీప్) ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్న కళాశాల విద్యార్థినులకు పోలింగ్ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు హక్కు అనేది దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమని ప్రతి ఓటరు మే 13 పోలింగ్ రోజున విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. యువత తాము ఓటు వేయడమే కాకుండా కుటుంబ సభ్యులు ఓటు వేసేలా ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజెయాలంటూ ఎన్నికల ప్రక్రియను వివరించారు. ఓటు హక్కును వినియోగించుకుంటే బలమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినవారు అవుతారని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నచ్చకపోతే ఎన్నికల సంఘం నోటా అనే అవకాశాన్ని కల్పించిందని అన్నారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో నూతనంగా 7078 మంది ఓటర్లు తొలిసారి తమ ఓటు హక్కు ను వినియోగించుకోనున్నారని తెలిపారు. ఓటింగ్ శాతం పెరగడానికి యువత కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నమూనా ఓటింగ్ మిషిన్ పనితీరును విద్యార్థులు పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీ.ఆర్.డీ.వో విజయలక్ష్మి, ఆయా కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్ కేసులో పరారీలో ఉన్న వ్యక్తి అరెస్ట్

## మాదాపూర్ డిసిపి..డాక్టర్ వీనిత్

శేరిలింగంపల్లి, మార్చి 21 (తరణం ప్రతినిధి):రాడిసన్ హెరిటల్ డ్రగ్స్ కేసులో ఏ13 అబ్దుల్ రెహమాన్ ను అరెస్ట్ చేసినట్లు మాదాపూర్ డీసీపీ వినీత్ వెల్లడించారు. అతనితో పాటు నరేందర్ అనే ఢిల్లీకి చెందిన మరొక నిందితుడిని అరెస్ట్ చేశామన్నారు. వీళ్ల నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ, జాగ్వార్ కారు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిందితులు ఢిల్లీ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్ లో విక్రయిస్తున్నారని డీసీపీ వినీత్ తెలిపారు. హైదరాబాద్లో 15 మంది ఏజెంట్ల సాయంతో యువత టార్గెట్గా డ్రగ్స్ విక్రయిస్తున్నారు. పబ్బులకు వెళ్లే యూత్ ను టార్గెట్ చేసుకుని డ్రగ్స్ విక్రయించారు. హైదరాబాద్ తో పాటు గోవా, బెంగళూరు, ముంబయి వంటి మెట్రో నగరాలు పబ్ కల్చర్ ఉన్న ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ పై నగరంలో అరు డ్రగ్ కేసులు నమోదు ఉన్నాయి. గచ్చిబౌలి, మలక్ పేట్, చాదర్ ఘట్, యాదగిరిగుట్ట పీఎస్ కేసులు ఉ న్నాయి. డ్రగ్స్ అమ్మగా వచ్చిన ఆదాయాన్ని రెహమాన్ విలాసవంతమైన కార్ల కొనుగోలుకు ఖర్చుపెట్టాడు. డ్రగ్స్ అమ్మగా వచ్చిన డబ్బుతో కార్లు కొనుగోలు చేయడానికి నరేందర్ సహకరించేవాడు. రెహమాన్ ఫైజల్ అనే డ్రగ్ ఫెడ్లర్ కింద పనిచేస్తాడు. డ్రగ్స్ కింగ్ ఫిన్ ఫైజల్ గోవాజైల్లో ఉన్నాడు. అతని ఆదేశాల మేరకు రెహమాన్ డ్రగ్స్ విక్రయిస్తున్నారు. ఫైజాల్ను పీటి వారింట్ పై హైదరాబాద్ కు తీసుకొస్తాం, రాడిసన్ పబ్ కేసులో వహీద్ అనే వ్యక్తి సయ్యద్ రెహమాన్ తో డ్రగ్స్ కొనుగోలు చేశాడు. రాడిసన్ పబ్ కేసులో మీనన్ యువతికి రెహమాన్ డ్రగ్ సప్లయ్ చేశాడు. రాడిసన్ పబ్ కేసులో




ఇప్పటి వరకు ఇద్దరు పరారీలో ఉన్నారు. కోర్టు నుండి అనుమతి వచ్చాక రాడిసన్ పబ్ కేసులో పట్టుబడిన వారికి మళ్లీ బ్లడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలు చేస్తాం. రెహమాన్ కు నైజీరియన్ లతో సంబంధాలు ఉన్నట్టు మా ఇన్వెస్టిగేషన్లో తేలింది. ఈ కార్యక్రమంలో డిసిపి తో పాటు ఎడిసిపిలు, ఏసీపీ, సీఐ లు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ డబుల్ బెడ్ రూమ్ నీటి వసతికి స్పందించిన అధికారులు

ఖానాపూర్ మార్చ్ 21(తరణం బ్యూరో)ఖానాపూర్ లో నీ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నీటికి కటకట ఉందని తెలుసుకున్ననిర్మల్ అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుదవారం సందర్శించారు అధికారులకు ఆదేశాలు మేరకు గురువారము మధ్యాహ్నం నిర్మల్ జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారులు జువలజిస్ట్ సుహాసిని డబుల్ బెడ్ రూమ్ వద్ద వాటర్ లెవల్ పరిశీలించారు వీరితో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారుఅధికారులు స్పందించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు

# బి ఆర్ ఎస్ కు నిర్మల్ జిల్లాలోషాక్



మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు విట్టల్ రెడ్డి సీ ఎం తో కాంగ్రెస్ లో చేరికనిర్మల్ మార్చ్ 21(తరణం బ్యూరో) రోజురోజుకు తెలంగాణలో బలహీనమైతున్న బిఆర్ఎస్ పార్టీకి నిర్మల్ జిల్లాలో మరో షాక్ తగిలింది నిర్మల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మంత్రి కోమటరెడ్డి వెంకట్ రెడ్డి ఖానాపురం ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరిపోయారు దీంతో నిర్మల్ జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అని చెప్పాలి ఇప్పటికే మాజీ మంత్రి నిర్మల్ వాసిఅల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సైతం కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలుస్తోంది విట్టల్ రెడ్డి రాజకీయ చరిత్ర గల కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా సౌమ్యుడిగా మంచి పేరుంది తండ్రి స్వర్గీయ గడ్డన్న ముధోల్ నియోజకవర్గంలో ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలవగా ఒకసారి కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు అయన తదనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి రాజకీయ వారసత్వంలోమొదటఎమ్మెల్యేగా గెలిచిన విట్టల్ రెడ్డి టిఆర్ఎస్ లో చేరి రెండుసార్లు గెలిచి ఒకసారి ఇండిపెండెంట్గా మొత్తం నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఉంది ప్రస్తుతం విఠల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రులు వెంకట్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి సీతక్క లతో చేరడం నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన బొజ్జపటేల్ ఖానాపూర్ లు కలవడంతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేరికలు కలిసి వస్తాయని పలువురు భావిస్తున్నారు

# అక్రమ మైనింగ్ కేసులో పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు

## గూడెం మధుసూదన్ రెడ్డి అరెస్ట్



పఠాన్ చేరు, మార్చి 21 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం గూడెం మధుసూదన్ రెడ్డిని అరెస్టు చేసి కంది జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో మరిన్ని విషయాలను రాబట్టేందుకు పోలీసులు మూడు రోజుల పాటు కస్టడీని కోరారు. ఈ మేరకు గురువారం కోర్టు మూడు రోజుల పాటు కస్టడీకి అనుమతి ఇచ్చింది. ముందుగా 14 రోజుల పాటు రిమాండ్ విధించిన కోర్టు ప్రస్తుతం పోలీసులకు కస్టడీకి అనుమతి ఇవ్వడంతో ఈ కేసుపై మరింత ఉత్కంఠ నెలకొంది. ఈ అక్రమ మైనింగ్ వ్యవహారంలో ఇంకా ఎవరి పాత్ర ఉంది అనే కోణంలో పోలీసులు తమ విచారణ కొనసాగించనున్నట్లు సమాచారం.

22.03_Thur-Tharanam 1-8.qxd 3/21/2024 7:46 PM Page 6



# బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా జేరిపాటి జైపాల్ నియామకం హర్షనీయం

## హెరీవ్ ఫౌండేషన్ చైర్మన్.. కొండా విజయ్ కుమార్



శేరిలింగంపల్లి, మార్చి 21 (తరణం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా పరిపాలనను కొనసాగిస్తుందని, ఇందుకు నిదర్శనంగా రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో వివిధ కార్పొరేషన్ లకు చేపట్టిన చైర్మన్ ల నియామకమే నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్ ను హెరీవ్ ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ హాకీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకొని ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జైపాల్ తో కలిసి విజయ్ కుమార్ మాట్లాడుతూ..ప్రజాక్షేత్రంలో దీర్ఘకాలికంగా కొనసాగుతూ నిజమైన ప్రజా నాయకులుగా ముద్రపడిన సీనియర్ రాజకీయవేత్త జేరిపాటి జయపాల్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి లభించడంతో ఆయనకు సముచిత స్థానం లభించిందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జైపాల్ బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించడంతో తెలంగాణ రాష్ట్రంలోని బిసి వర్గాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని బిసి సామాజిక వర్గాల అభ్యున్నతి, సంక్షేమం విషయంలో జేరిపాటి జైపాల్ నిర్మాణాత్మక కార్యాచరణతో ముందుకు సాగుతారని, బీసీల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కొండా విజయ్ కుమార్ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో హెరీవ్ ఫౌండేషన్ ప్రతినిధులు రెడ్డి ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ సర్వే చెయ్యం

## పాత ఫోను పని చేయడం లేదు, ఐప్యాడ్ ఇవ్వాలని సి ఐ టూ యు డిమాండ్



ఖానాపూర్ మార్చ్ 21(తరణం బ్యూరో) ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీలు ఫ్యామిలీ సర్వేలు చేయాలంటే ప్రస్తుత ఫోన్లు పనిచేయడం లేదని ఐఫోన్లు ఇవ్వాలని సిఐటియు యూనియన్ డిమాండ్ చేసింది సందర్భంగా ఐసిడిఎస్ఖానాపూర్ సిడిపి ఓ కువినతిపత్రం సమర్పించారు సందర్భంగా ముఖ్యఅతిథిగా బొమ్మెనసురేష్ జిల్లా కార్యదర్శి మాట్లాడు అంగన్వాడీ టీచర్లకు గత కొన్ని సంవత్సరాలు కింద సామ్సంగ్ ఫోన్లు ఇవ్వడం అవి పనిచెయ్యడం లేనికారణంగ ఫ్యామిలీ సర్వే చేయమనిక అధికారులు చెప్పడం జరిగిందని అన్నారు ఐప్యాడ్ఇచ్చేవరకు,కుటుంబ సర్వే చేయ మన్నారు సిడిపిఓ సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లాపై ఒత్తిడి చేయడం మానుకోవాలన్నారు నాట్ కెమెరా లో ఫోటోలు పెట్టమని, చేయమని ఇబ్బందులకు గురిచేస్తున్నారు ఆ ఫోన్లో లాగిన్ కావడం లేదన్నారు అంగన్వాడి టీచర్ల ,హెల్పర్ల సమస్యల పైన గత కొన్ని సంవత్సరాలుగా అనేక రకాల పోరాటాలు నిర్వహించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. ఇందులో అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు పి విజయ ప్రాజెక్టు కోశాధికారి ఎస్ భాగ్య ఉపాధ్యక్షులు గీతాంజలి పద్మ మునీంద్ర రామలక్ష్మి రాజేశ్వరి రేఖ సంధ్య ప్రమీల సత్య అక్క తదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ



శేరిలింగంపల్లి, మార్చి 21 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గత వారంలో మార్చ్11, 2024 జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్న వారికి గురువారం శేరిలింగంపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి చేతుల మీదుగా ప్రతి ఒక్కరికి ఉచితంగా అద్దాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రాలో కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి జిల్లా ఎన్టీఆర్ సంగఅధ్యక్షులు కొండాజి సాయి ప్రసాద్



ఖానాపూర్ మార్చ్ 21(తరణం బ్యూరో) ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గెలిచి ముఖ్యమంత్రిగా అవుతారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు కొండాజిసాయిప్రసాద్ అన్నారుఇప్పటివరకు జగన్ పాలనలో విసిగిపోయిన ఆంధ్ర ప్రజలు చంద్రబాబు కూటమి ఓటు ఇచ్చి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారుస్వర్గీయ ఎన్టీఆర్ చంద్రబాబు పాలనలో ఉమ్మడి రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు ఆంధ్ర రాష్ట్ర ఎన్నికలకు తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి కార్యకర్తలు పాల్గొని తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు అయిన తెలుగుదేశం పార్టీ వారి అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని సాయి ప్రసాద్ అన్నారు తెలంగాణలో చంద్రబాబు నాయుడు ఏ పార్టీని బలపరిచిన దానికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సాయి ప్రసాద్ తెలిపారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోకల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవాలని ఈ సందర్భంగా కోరారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో నీ డబుల్ బెడ్ రూమ్ల ఎంపికలలో జరిగిన అవి నితి అవకతవకలపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించాలని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు పట్టించుకోవాలని జిల్లా ఎన్టీఆర్ సంఘ అధ్యక్షులు సాయిప్రసాద్ కోరుతున్నారు

# సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు ఏవి..?

## -సంఘాలకు ఎన్నికలు జరిగి 14 ఏళ్లకు
## కాంగ్రెస్ సర్కార్ పునరుద్దరిస్తుందా.?
## -డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్.





హైదరాబాద్ మార్చి 21( తరణం బ్యూరో) సాగునీటి వినియోదారుల సంఘాలకు 14 ఏళ్లగా ఎన్నికలు నిర్వహించడం లేదు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడే ఏర్పాటు చేసిన ఈ సంఘాల పునరుద్దరణ పై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు అని. డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆదర్శ రైతుల వ్యవస్థను రద్దు చేసి రైతుబంధు సమితులను ఏర్పాటు చేశారు అని శ్రీరాంసాగర్, కాకతీయ కాల్వలతో పాటు కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం పునరుద్దరుణ పనులు చేపట్టిన ప్రభుత్వం నీటి వినియోగంపై పర్యవేక్షణ కోసం సాగునీటి సంఘాల పునరుద్దరణ చేపడితే బాగుండేదన్న అభిప్రాయాలు వ్యక్తమావుతున్నాయి అని అన్నారు. 100 ఎకరాల ఆయకట్టు కు ఓ సంఘం. సాగునీటి వినియోదారుల సంఘం ఏర్పాటుకు కనీసం 100 ఎకరాల ఆయకట్టు ఉండాలనే ప్రతిపాదిక అమలు చేశారు. ఆ కాల్వ ఆయకట్టు పరిధిలో ఉ ంది 18 ఏళ్ల పైబడిన వారికి ఓటరుగా పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించారు.ఆయా సంఘాల పరిధిలోని ఓట్టర్లు తమ సంఘ ప్రదేశిక సభ్యుడిని, ప్రదేశిక సభ్యులంతా చైర్మన్ ను ఎన్నుకునేవారు. రెండేళ్లకు 1/3 వంతు సభ్యులు పదవి విరమణ చేసేలా మార్యదర్శకాలు రూపొందించారు. ఒక్కో సంఘంలో 12 మంది సభ్యులు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో ఒక 180 సాగునీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. ఒక్కో సంఘంలో 12 మంది ప్రదేశిక సభ్యులు ఉన్నారు. ఇలా 10 సాగునీటి సంఘాల చైర్మన్లను ఓ డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ ను ఎన్నుకుంటారు.18 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు ఓ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఎన్నుకున్నారు. 1997లో తొలసారి సంఘం ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత 2003 లో రెండోసారి నిర్వహించారు. రొటేషన్ పద్ధతిన 2010లో నిర్వహించేందుకు అప్పటి అధికార యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లు చేసింది. అనువాహంగా ప్రభుత్వంపాత కమిటీలనే మరో ఏడాది 2011 జనవరి పొడిగిస్తూ

ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత మరో ఏడాది 2012 జనవరి 31 కి పెంచుతూ ఆదేశాలు ఇచ్చింది. అనంతరం ఆ ఊసే ఎత్తలేదు.కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రంగం పైనే ప్రధానంగా ఫోకస్ పెట్టిన నేపథ్యంలో అందులో భాగమైన సాగునీటి వినియోదారులతో సంఘాలను ఏర్పాటు చేస్తే నీటి వినియోగంపై పర్యావేక్షించే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొన్నారు అని అన్నారు.

# పార్లమెంట్ఎన్నికలకు జిల్లాకు కేంద్ర పారా మిలిటరీ రాక

## ఎస్పిడాక్టర్ జానకి షర్మిల వెల్లడి
## సాయుధ ప్రత్యేక బలగాల వసతి సిర్పల్లి
## అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను పరిశీలన



నిర్మల్ మార్చ్ 21(తరణం బ్యూరో)మే 13 న జరిగేపార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల దృశ్య కేంద్ర పారామీటర్ పొలగాలు రానున్నట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల తెలిపారు ఎన్నికల నియమావళిలో బాగంగా ఏర్పాటు చేసిన సిర్పల్లి అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను గురువారం ఆకస్మికంగా సందర్శించి చెక్ పోస్ట్ లలో సిబ్బంది తనిఖీచేసివిధులను ఎస్పీ పరిశీలించారు. అందులో భాగంగనే అయా చెక్ పోస్ట్ లలో ఇప్పటికీ వరకు సీజ్ చేసిన నగదు, లీక్కర్, ఇతర వస్తువుల వివరాలను చెక్ పోస్ట్ అధికారులు ఎస్పీ కీ వివారించారు. ఈ సంధర్బంగా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల మాట్లాడుతూ.....ఎన్నికల నియమావళి పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్ర సాయుధ బలగాలు పూర్తి సహకారం అందించాలని తమకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆదేశించారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు.ఎన్నికలలో ప్రజలను ప్రభావితం చేయడానికి డబ్బు,మద్యం ఇతర సామాగ్రి జిల్లాలోనికి ప్రవేశించకుండా చెక్ పోస్టుల ద్వారా వివిధ శాఖల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. మహారాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వాహనాల తనిఖీల సమయంలో వీడియోగ్రఫీ తీసుకోవాలని అన్నారు. తనిఖీలలో 50 వేలకు మించి పట్టుబడిన నగదును పంచనామా నిర్వహించి జిల్లా గ్రీవెన్స్ కమిటికి అప్పగించాలని అధికారులకు సూచించారు. చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందికి అవసరమైన సదుపాయాల గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఎస్.హెచ్.ఒ.లు తమ ఏరియాపై పూర్తి అవగాహన కలిగి ఉండి అల్లర్లు సృష్టించేవారిని, పాత నేరస్తులను ముందుగా గుర్తించి బౌండోవర్ చేయాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాల్సిన భాద్యత మన అందరిపై వుందని అన్నారు. ఎవరైనా విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన శాఖాపరమైన చర్యలుంటాయనీ హెచ్చరించారు. చెక్ పోస్ట్ లలో సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొవాలని, రాత్రి సమయాలలో తనిఖీ నిర్వహించేటప్పుడు రేడియం జాకెట్స్ ధరించాలని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎస్ హెచ్ ఓ పోలింగ్ కేంద్రాల వారిగా సందర్శన చేసి, మౌళిక సదుపాయాలు, అప్రోచ్ రోడ్లు, భద్రత మరియు తదితర అంశాలపై పునర్ పరిశీలన చేయాలన్నారు, అలాగే ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్ లైన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రాధాన్యత ఇవ్వాలని గత చరిత్ర, ప్రస్తుత పరిస్థితులను అంచనా వేయాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ ఎస్.బి ఇన్స్పెక్టర్, శ్రీనివాస్ నిర్మల్ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు

# యాదవ్ ల చరిత్ర తెలుసుకోవలసిన పుస్తకం “గొల్లల చరిత్ర – సంస్కృతి”

## అధ్యక్షులు..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మార్చి 21 (తరణం ప్రతినిధి):యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణలో ఉన్న ప్రతి యాదవ ఇంటికి మన పోతరవేని తిరుపతి యాదవ్ రచించిన “గొల్లల చరిత్ర – సంస్కృతి పుస్తకమును ప్రతి ఇంటికి చేరవెయ్యాలనే దృఢ సంకల్పంతో గురువారం బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ చేతుల మీదుగా మన “గొల్లల చరిత్ర – సంస్కృతి “ పుస్తకమును ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రానున్న రోజులలో బహుజన రాజ్యాధికారం వస్తుందని, బీసీ బిడ్డలంతా వారి జాతులను చైతన్య పరుస్తూ ముందు కెళ్లాలని అందులో భాగంగా గురువారం మన యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ చేస్తున్నటువంటి కార్యక్రమం యాదవ జాతికి ఎంతో దోహదపడుతుందని వారు తెలియజేశారు. రచయిత పోతరవేని చాలా శ్రమకోర్చి యాదవుల చరిత్రను నాటినుండి నేటి వరకు యాదవులు అనుసరిస్తున్న సాంప్రదాయాలను పద్ధతులను ఒక పుస్తక రూపంలో ఆవిష్కరించినదే “గొల్లల చరిత్ర సంస్కృతి”. ఇలాంటి పుస్తకం ప్రతి యాదవుని ఇంట్లో ఉండాలని మన చరిత్ర మనకు తెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవులకు గొల్లల చరిత్ర సంస్కృతి పుస్తకమును అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద రాజుల మధు, అశోక్, ప్రవీణ్, వినయ్ కుమార్, కృష్ణ యాదవ్, శ్యామ్ యాదవ్, మహేష్ యాదవ్, యాదవ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

22.03_Thur-Tharanam 1-8.qxd 3/21/2024 7:46 PM Page 7



# అడవుల సంరక్షణ అందరి బాధ్యత.

## ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి.




రాయచోటి మార్చి21 తరణం ప్రతినిధి మానవులకు, జంతువులకు అన్ని విధాల ఉపయోగపడే అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అడవుల సంరక్షణ పై గురువారం ఉదయం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు పక్షులు, జంతువులకు నివాసాలు మాత్రమే కాకుండాఅవి సమీపంలో నివసించే ప్రజలకు జీవనాధారంగా కూడా ఉపయోగపడుతున్నాయన్నారు. అడవులు ఎక్కువగా ఉంటే వర్షాలు విస్తారంగా కురుస్తాయన్నారు. మానవులు బతకడానికి అవసరమైన ఆక్సిజన్ అడవుల నుంచి

ఉచితంగా లభిస్తుందన్నారు. అడవులను నరికి వేయడం వలన భూగోళం వేడెక్కుతుందన్నారు. ఫలితంగా మంచు పర్వతాలు కరిగి సముద్ర తీర ప్రాంతంలోని అనేక నగరాలు మునిగిపోవడం జరుగుతుందన్నారు. అడవుల ప్రాముఖ్యంపై ప్రజలందరికీ అవగాహన కలగజేయడం ఎంతో అవసరం అన్నారు. అనంతరం అడవుల సంరక్షణ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శంకరయ్య, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు రవిశంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేర్ క్యాంపనియన్ ప్రోగ్రామ్ శిక్షణ ను ప్రారంభించిన డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య






రాయచోటి మార్చి21 తరణం ప్రతినిధి మూడు రోజులపాటు నిర్వహించే.కేర్ క్యాంపనియన్ ప్రోగ్రామ్ (సంరక్షణ సహచర కార్యక్రమం)శిక్షణ ను జిల్లా కేంద్రంలోని కే. రామాపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య ,డి.పి.ఎమ్.ఓ డాక్టర్ రియాజ్బెగ్, డి.ఎన్. ఎమ్.ఓ.డాక్టర్ విషువర్ధన్ రెడ్డి లు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా డి.ఎమ్. హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో పని చేస్తున్న సి.హెచ్.ఓ/ఎమ్.ఎల్.హెచ్.పి (సమాజ ఆరోగ్య అధికారులు)లకు జిల్లాలోని మూడు డివిజన్ లలో మూడు బ్యాచ్ ల చొప్పున మొత్తం 9 బ్యాచ్ లతో కలిపి 375 సి.హెచ్.ఓ లకు సి.సి.పి (కేర్ క్యాంపనియన్ ప్రోగ్రాం)పైన జిల్లా నుండి ఎంపిక చేయబడిన వైద్యులు విజయవాడలో శిక్షణ పొంది ఇక్కడ టి.ఓ.టి గా వ్యవహరిస్తూ సి.హెచ్.ఓ లకు శిక్షణ ఇస్తారు.ఈ సి.సి.పి శిక్షణ లో సి.హెచ్.ఓ లకు ఆరోగ్య సంరక్షణ సేవలలో నైపుణ్యాలను గుర్తించడానికి తోడ్పడుతుంది మరియు కోడ్ ఎలా దేవోలోప్ చేయాలి,లెర్నింగ్ లో మెళకువలు,శిక్షణ మాడ్యూల్స్ పై అవగాహన కల్పిస్తారు.కుటుంబ సంరక్షణ సేవకులకు మెళకువలు నేర్పింపబడుతుంది అని అన్నారు.డి.పి.ఎమ్.ఓ డాక్టర్ రియాజ్బెగ్ మాట్లాడుతూ ఒక్కో డివిజన్ లో ఒక్కొక్క శిక్షణ పొందిన టి.ఓ.టి ల చేత రాయచోటి, రాజంపేట, మదనపల్లె డివిజన్ లలో 3రోజుల పాటు ఈ శిక్షణ 21.3.24 నుండి 4.4.24 వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం డాక్టర్ సంధ్య జిల్లా కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగిచున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో టి.ఓ.టి.డాక్టర్ జవహర్ బాబు మరియు రాయచోటి డివిజన్ లోని వివిధ పి.హెచ్.సి లలో పనిచేయుచున్న సి.హెచ్.ఓ లు హాజరయ్యారు.

# ఆంధ్రప్రదేశ్ యావత్తు ప్రజా నీకానికి ఆధర్శంగా నిలుస్తున్న రాయచోటి రక్తదాతలు

## డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్

రాయచోటి మార్చి21 తరణం ప్రతినిధి నిన్న రాత్రి 12 గంటల సమయం లో అన్నమయ్యా జిల్లా రాయచోటి కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో పట్టణానికి చెందిన సుమియా అనే గర్భిణీ రక్తహీనతతో బాధపడుతున్నడంతో వారికి అత్యవసరంగా రక్తం రక్తనిధి కేంద్రాలను లభించకపోవడంతో వెంకటేష్ అనే యువకుడు చే స్వచ్ఛందగా రక్తదానం చెయ్యడానికి ముందుకు రావడం అభినందనీయము అని ప్రముఖ సంఘా సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేటికీ రక్తదానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని, బలహీనంగా అవుతామనే అపోహలు ఉన్నాయని,రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు,క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటివి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఎన్నో సర్వేల ద్వారా తెలిసిందని,ప్రతి ఒక్కరూ రక్తదానకి ముందుకు రావాలని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతకు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అబూజర్, సమీర్, నవాజ్,గణేష్ మరియు రక్తనిది సిబ్బంది



పాల్గొనడం జరిగింది

# కాకాణి అక్రమ మైనింగ్ లో కలెక్టర్, ఎస్పీలకు వాటాలు..

## కలెక్టర్,ఎస్పీల పై ఈసీ కి పిర్యాదు చేస్తాం..
## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



నెల్లూరు మార్చి 21(తరణం బ్యూరో )వేల కోట్ల విలువైన అక్రమ దందాలో భాగముండటంతోనే ఉన్నతాధికారుల మౌనం. వారి దారిలోనే కింది స్థాయి అధికారులువాటాలుఅందుతున్నాయి.వరదాపురం, మరుపూరు, మొగళ్లూరు, విరువూరులో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి పేర్కొన్నారు.నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహం రెడ్డి మీడియా తో మాట్లాడుతూ.వేల కోట్ల విలువైన క్వార్ట్జ్, ఇసుక, గ్రావెల్ దోపిడీ జరుగుతోంది.ప్రజల సొత్తును ఇష్టారాజ్యంగా దోచేస్తున్న మంత్రి , ప్రజాప్రతినిధులతో కలెక్టర్, ఎస్పీ మంత్రి, రెవెన్యూ, మైనింగ్ అధికారులు, పోలీసులు కుమ్మక్కు కావడం సిగ్గుచేటు అన్ని అక్రమ మైనింగ్ కు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంత మండలమైన పొదలకూరు అడ్డాగా మారింది. విరువూరు ఇసుక రీచ్, వరదాపురం మైన్, మరుపూరుతో పాటు మొగళ్లూరు రెవెన్యూ భూముల్లో మైనింగ్ ద్వారా వేల కోట్లు దోచేశారు. వరదాపురంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై గత ఏడాది డిసెంబర్ 2న నేను పోరాటం చేపట్టాను. ఈ రోజుకీ ఎవరిపై కేసు పెట్టలేదు. పూచికపుల్లంత రికవరీ జరగలేదు. మైన్ ప్రాంతంలో వెలుగుజూసిన ప్రమాదకరమైన పేలుడు పదార్థాలకు సంబంధించి చర్యలు లేవు. వీటికి సంబధించి కలెక్టర్ దగ్గర సమాధానమే లేదు మేం సత్యాగ్రహాలు చేసినా, నిరసనలు తెలిపినా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మైనింగ్ ను ఆపలేమని జిల్లా అధికారులు చేతులెత్తేశారు. కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని స్థాయిల్లోని అధికారులు తాము జీతాలు తీసుకుంటాము, మంత్రి కాకాణికి, వైసీపీ ఎమ్మెల్యేలకు కాళ్లు వత్తుతాం కానీ చర్యలు తీసుకునే దమ్ము తమకు లేదని రుజువు చేశారు.కేంద్ర ప్రభుత్వానికి మేము ఫిర్యాదు చేసిన తర్వాత కేంద్ర అధికారుల జోక్యం చేసుకోవడంతో వరదాపురంలో తవ్వకాలు ఆపారు.ఆ వెంటనే మొగళ్లూరులోని ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్ మొదలుపెట్టారు. మొగళ్లూరులో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై ఫిబ్రవరి 12న నెల్లూరు కలెక్టరేట్ స్పందనలో కలెక్టర్ కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం. కానీ చర్యలు లేవు,ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత మార్చి 18న మొగళ్లూరులో మైనింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని మేం పరిశీలించాంఉదయం 7.55 గంటలకు కూడా మైనింగ్ కొనసాగుతోంది. జీపీఎస్ ఆధారిత ఫొటోలను కలెక్టర్ కు పంపాంకోడ్ అమలులోకి వచ్చిన తర్వాత పంపిన ఫొటోలు కావడంతో ఒక అధికారిని మైనింగ్ జరిగే ప్రాంతానికి పంపి మమ అనిపించారు.మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తన సహాయకుడితో పాటు డ్రైవర్ కలిసి మైన్ ను చూసి వెళ్లారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూమిలో వందల కోట్ల విలువైన క్వార్ట్జ్ ను తవ్వేస్తుంటే ఆర్డీఓ, తహసీల్దార్లు స్పందించడం లేదంటే విశేషం..సామాన్యులపై ప్రతాపం చూపించే పొదలకూరు పోలీసులు ఈ అక్రమ మైనింగ్ దందాను పట్టించుకోరంటఈసీ(ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్) లేకపోయినా ఐదేళ్లుగా విరువూరు ఇసుక రీచ్ లో తవ్వకాలు ఆపలేదు ఏడాదిగా రాపూరు, సైదాపురం, గూడూరు రూరల్, పొదలకూరు మండలాల్లో పట్టపగలే ప్రజల సొత్తును దోచేస్తుంటే పట్టించుకోని కలెక్టర్ నిన్న చర్యలు తీసుకుంటున్నామంటూ ఒక మెసేజ్ ఇచ్చారు. కానీ తీసుకున్న చర్యలు శూన్యంప్రధానంగా సైదాపురంలో ఏడాదిగా యథేచ్ఛగా దోపిడీ జరుగుతుంటే కలెక్టర్, ఎస్పీలకు కళ్లు కనిపించలేదా కాకాణి గోవర్ధన్ రెడ్డి చేస్తున్న అక్రమ మైనింగ్ లో కలెక్టర్, ఎస్పీ భాగాలు పెట్టుకున్నారు. వేల కోట్ల దోపిడీలో భాగస్వాములయ్యారు.వాటాలు

ఉండటంతోనే చర్యలు తీసుకునే విషయంలో అధికారులు వెనక్కి తగ్గుతున్నారు. వరదాపురంలో రూ.500 కోట్లు, మరుపూరులో రూ.400 కోట్లు, మొగళ్లూరులో రూ.500 కోట్ల విలువైన క్వార్ట్జ్, విరువూరులో రూ.300 కోట్ల విలువైన ఇసుక లేచిపోయింది.ఈ స్థాయిలో దందా జరుగుతుంటే చూసీచూడనట్టుండే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటే అక్రమ దందాలో వాటాలు లేకుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు. ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారు.మొగళ్లూరులోనూ ప్రమాదకరమైన పేలుడు పదార్థాలతో బ్లాస్టింగులు చేసి భారీ గుంత ఏర్పరిచారు. ఇంత బరితెగించిన జిల్లా

ఉన్నతాధికారులను మా జీవితంలో చూడలేదు. వీరిపై ఎన్నికల కమిషన్ కు కూడా ఫిర్యాదు చేస్తున్నాం. ఈ అధికారుల పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరుగుతుందనే నమ్మకం కూడా లేదు,త్వరలో టీడీపీ అధికారంలోకి రాగానే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించి ఈ అక్రమాలన్నింటిపై విచారణ జరిపిస్తాం.మాజీ మంత్రి సోమిరెడ్డి మీడియాకు వివరించారు.

# జగన్ సంక్షేమ పాలన చారిత్రాత్మకం...

## హామీలిచ్చి మోసం చేసిన ఘనత చంద్రబాబుది...
## సంబేపల్లె మండలం గుట్టపల్లె లో
## నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో
## ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





రాయచోటి మార్చి21 తరణం ప్రతినిధి జగన్ సంక్షేమ పాలన చారిత్రాత్మకమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లె మండలం గుట్టపల్లె గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం లో ఉదయం 6 గంటలకు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు గొర్ల రమేష్ రెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకట రమణ నాయుడు స్థానిక నాయకులు, కార్యకర్తలు , ప్రజలతో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని బట్టావాండ్లపల్లె, రామకృష్ణారెడ్డి నగర్, గుదియవాండ్లపల్లె, హరిజన వాడ, బోదవాని వడ్డెపల్లె ,అంకిరెడ్డిగారిపల్లె, శెట్టిపల్లె గ్రామంలోని బురుజు కాడ హరిజన వాడలలో శ్రీకాంత్ రెడ్డి ప్రచారం చేపట్టారు. ఇంటింటి ప్రచారంలో జగన్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియపరుస్తూ , మరోమారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి,ఆశీర్వదిస్తే ప్రజలకు మరింత మెరుగైన పాలన,సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని ,ఎంఎల్ఏ అభ్యర్థిగా తనకు, ఎంపి అభ్యర్థిగా మిథున్ రెడ్డి కి మరోమారు అవకాశం కల్పించాలని శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రార్థించారు.

# మున్సిపల్ కార్మికుల పియఫ్ సొమ్ము మొత్తం జమచేయాలి

అన్నమయ్య మార్చి 21(తరణం బ్యూరో). మున్సిపల్ కార్మికుల పియఫ్ సొమ్ము మొత్తం వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయాలనీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ. రామాంజులు పేర్కొన్నారు. గురువారం స్థానిక సి ఐ టి యు జిల్లా కార్యాలయం నందు యం చెన్నయ్య అధ్యక్షతన జరిగిన మున్సిపల్ యూనియన్ పట్టణ విస్తృత స్థాయి సమావేశం లో రామాంజులు మట్లాడుతూ కార్మికులు నిత్యం శ్రమించి తన జీతం లో ని కొంత సొమ్ము ను భవిష్య నిధి గా భద్రపరచు కుంటే పియఫ్ ఖాతా కు జమచేయకుండా వారి సొమ్మును ప్రభుత్వం స్వాహా చేయడానికి అధికారులు సహకరిస్తున్నారని ఇటువంటి అధికారులను సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేసారు. 2014 నుండి నేటి వరకు 3 ఖాతాలు గా పియఫ్ ను డివైడ్ చేసి దోచుకున్నారని ఆరోపించారు. గత కలెక్టర్ చర్యలతో ఒక ఖాతా గా సరిచేసినట్టే చేసి తప్పుకున్నారని విమర్శించారు. పియఫ్ సొమ్ము మీద ప్రజాప్రతినిధులకు అధికారులకు విన్నవించిన ఫలితం లేనందున వచ్చే ఎన్నికల్లో పాలకులకు గట్టి బుద్ది చెబుతామని మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు యం. చెన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో అగ్గరామయ్య శంకరయ్య తిరుపాల్



మంగమ్మ తిరపతమ్మ, సుభాషిణి,ఉమా మహేశ్వరీ రమణమ్మ సురేష్ సిద్దయ్య చిన్న వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు

### మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరు మార్చి 21(తరణం బ్యూరో )భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. గురువారం నెల్లూరు నగర పరిధిలోని భక్తవత్సల నగర్ లో గల కేఎన్ఆర్ మున్సిపల్ హై స్కూల్, నవాబుపేట బివిఎస్ బాలికల హై స్కూల్, స్టోన్ హౌస్ పేటలోని ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లందరూ ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపడుతున్నట్లు చెప్పారు. ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సహాయక కేంద్రం ద్వారా ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకుని, ఆ పోలింగ్ కేంద్రానికి సులువుగా వెళ్లి ఓటు వేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. దీంతో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై దృష్టిసారించామని, వేసవికాలం దృష్ట్యా ఎండ, వడగాలుల నుంచి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేయడం, తాగునీరు అందుబాటులో ఉంచడం వంటి సౌకర్యాలు



కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో వికలాంగుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ర్యాంపుల ఏర్పాటు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట నెల్లూరు, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, మలోల, సెక్టోరల్ అధికారులు పి హరికృష్ణ, రాజేష్ కుమార్, సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.

# నేరస్థులకు సరైన సాక్ష్యాధారాలతో శిక్ష పడేలా చూడాలి

### వర్క్ షాప్ లో పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం
### జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్




కడప మార్చి 21తరణం (క్రైమ్ రిపోర్టర్ )సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని జిల్లా ఎస్.పి సిద్దార్ధ్ కౌశల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎలక్షన్ సెల్ అధికారులకు వర్క్ షాప్ (శిక్షణా కార్యక్రమం) కు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ లైసెన్సుడ్ తుపాకులను వెంటనే డిపాజిట్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల సందర్బంగా, 2024 ఎన్నికల నేపథ్యంలో నమోదైన నేరాల దర్యాప్తు వేగవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, నేరస్థులకు సాక్ష్యాధారాలతో శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల సంబంధిత కేసుల్లో దర్యాప్తు నైపుణ్యత పెంపొందించుకుని వేగవంతంగా విచారణ జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని, ఎక్కడా చిన్న ఘటనకు తావుండకూడదని ఎస్.పి పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ప్రొద్దుటూరు డి.ఎస్.పి మురళీధర్, జమ్మలమడుగు డి.ఎస్.పి డా.టి.డి యశ్వంత్, పులివెందుల డి.ఎస్.పి వినోద్ కుమార్, మైదుకూరు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, డి.టి.సి డి.ఎస్.పి రవి కుమార్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్లు'దిశ' ఇన్స్పెక్టర్ వెంకట కుమార్, డి.టి.సి ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, డి.టి.ఆర్.బి ఇన్స్పెక్టర్ రాజా ప్రభాకర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సయ్యద్ హాషం, కడప టూ టౌన్ సి.ఐ ఇబ్రహీం, రూరల్ సి.ఐ రమణారెడ్డి,సి.కె దిన్నె సి.ఐ శంకర్ నాయక్, ఇన్స్పెక్టర్ రాంభూపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# బృందా వృద్ధాశ్రమం సందర్శన

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ
### కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్




కడప, మార్చి 21 (తరణం ప్రతినిధి )కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ కడప నగరం ఆజాద్ నగర్ నందు గల బృందా ఓల్డ్ ఏజ్ హౌమ్ ను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సీనియర్ సిటిజన్లను పలకరించి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 మరియు ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ



నియమావళి 2011 ను వివరించారు. సంరక్షణ , భద్రత కల్పించవలసిన వృద్ధులను విడిచిపెట్టిన, పరిత్యాగం చేసే విధంగా బుద్ధిపూర్వకంగా వ్యవహరించిన అట్టివారు శిక్షార్హులు అని అన్నారు. శిక్షాకాలం గరిష్టంగా మూడు నెలలు జైలు శిక్ష లేదా అపరాధ రుసుము గరిష్టంగా ఐదు వేల రూపాయలు లేదా రెండింటినీ కలిపి విధించ వచ్చును అని అన్నారు. అర్హులు తగిన సమాచారం కొరకు, సూచనలకు మరియు న్యాయ సేవల కై ప్రతి ఆర్డీవో ఆఫీసు నందు సంప్రదించగలరు అని అన్నారు. కడప జిల్లాలో మూడు ట్రిబ్యునల్స్ కలవు అవి రెవెన్యూ డివిజనల్ అధికారి కడప, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజంపేట, రెవెన్యూ డివిజన్ అధికారి జమ్మలమడుగు. అప్పిలేట్ అధికారిగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు. సీనియర్ సిటిజన్స్ టోల్ ఫ్రీ నెంబర్:14567, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో బృందా ఓల్డ్ ఏజ్ హౌమ్ నిర్వాహకులు బాలసుబ్బయ్య మరియు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# మీడియా సెంటర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించిన.కలెక్టర్ హరి నారాయణన్



నెల్లూరు మార్చి 21(తరణం బ్యూరో )సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రాంగణంలోని డి ఆర్ డి ఏ కార్యాలయం మిద్దె పైన ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కిషోర్ ను పలు వివరాలు అడిగి తెలుసుకుని తగిన ఆదేశాలు జారీ చేశారు. మీడియా సెంటర్లో ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు 24ని7 పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులపై వస్తున్న అడ్వర్టైజ్మెంట్లను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.అనంతరం నెల్లూరు నగరపాలక సంస్థలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ వికాస్ మర్మత్ కు సూచించారు.

# అధ్యాపకులు మూల్యాంకన సెంటర్ హాజరు కావాలి

### ఆర్ ఐ ఓ. బి.వెంకటసుబ్బయ్య

కడప మార్చ్ 21 (తరణం విలేకరి)కడప ఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం శుక్రవారం (22.03.24) తేదీన ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమగును. స్పాట్ అపాయింట్మెంట్ ఆర్డర్ ఆయా జూనియర్ కాలేజీల జ్ఞానభూమి లాగిన్ లో ఉంచబడ్డాయి.కళాశాలప్రధానోపాధ్యాయులు వాటిని డౌన్లోడ్ చేసుకొని, తమ తమ లెక్చరర్ లను అందర్నీ రిలీవ్ చేసి ,మూల్యాంకనకు ఉదయం 10గంటలకు హాజరయ్యేలా చూడాలని బి.వెంకట సుబ్బయ్య,ఆర్ఐఓ కడప,ఒక ప్రకటనలో తెలియజేశారు. స్పాట్ వాల్యుయేషన్ అపాయింట్మెంట్ ఆర్డర్స్ పొందిన అధ్యాపకులు మూల్యాంకనానికి హాజరు అయ్యేలా చూడడం కళాశాల ప్రిన్సిపల్ మరియు యాజమాన్యం బాధ్యత. హాజరుకాని ప్రతి అధ్యాపకుని మీద రోజుకు వెయ్యి రూపాయల ప్రకారం, కాలేజీ ప్రిన్సిపల్ మరియు యాజమాన్యాలపై జరిమానా విధించబడును మరియ కఠిన చర్యలు తీసుకొనబడునని ఇంటర్మీడియ మండలి కార్యదర్శి సౌరవ్ గౌర్



ఇదివరకే హెచ్చరించినట్టు, ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య ఈ ప్రకటనలు తెలియజేశారు.

# నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

### టిడిపి నేత మేడా విజయ శేఖర్ రెడ్డి



రాజంపేట.మార్చి.21 (తరణం ప్రతినిధి) నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం రాజంపేట నియోజకవర్గం మీదుగా బద్వేల్ కు వెళ్తుండగా రాజంపేట నియోజకవర్గం వెంకటరాజంపేట లోని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం వద్ద తెలుగుదేశం పార్టీ రాజ్యంపేట నియోజకవర్గ నేత మేడ విజయ శేఖర్ రెడ్డి జనసేన పార్టీ ఇంచార్జ్ ముకరం శాంధ్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెను ఆహ్వానిస్తూ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ ప్రజ్ఞావికాస్ విజేతలకు బహుమతులు

### -ఎస్ ఎఫ్ ఐ.

కడప, చిన్న చౌక్, మార్చి -21-(తరణం విలేఖరి)-ఖాజీపేట మండలంలోని టెన్త్ క్లాస్ ప్రజ్ఞావికాస్ విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూటెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు భారత విద్యార్థిసంఘం (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రజ్ఞావికాస్ పరీక్షను నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా ఖాజీపేట మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది.మొదటి బహుమతివిజేత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్కూల్ నుంచి అక్షర,రెండవ బహుమతి మోడల్ హై స్కూల్ నుంచి శిశులోక , మూడో బహుమతి రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుంచి జోషికలకు,బహుమతులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు.ఈ పేపర్ ను రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ మరియు సీనియర్ ఉపాధ్యాయులు స్వయంగా తయారు చేశారని వీటిలోఉన్న ప్రశ్నలు పబ్లిక్ లో ఉపయోగపడతాయని, దీనిద్వారా విద్యార్థులు ముందుగానే పరీక్షకు సమసిద్ధంగా ఉంటారని,టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు మంచిమార్కులు సాధించాలని, అదేవిధంగా పైచదువులకు



వెళ్తున్న విద్యార్థులకు ముందుగా అభినందనలు తెలియజేసుకుంటూ, రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా ఉంటుందని వారు చదువులో ప్రోత్సహిస్తూ వారికి ఎలాంటి సమస్య ఉన్న ముందు ఉంటుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సుబ్బు, అభి తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.